


# ప్రజాప్రశ్న


తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 365, పేజీలు - 08

గురువారం, మే 29, 2025 వెల: 5 రూ/.


Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



## మణిపూర్‌లో వరుసగా మూడు భూకంపాలు

- అత్యధికంగా 5.2 తీవ్రతతో భూకంపం

2లో..



## కాళేశ్వరం పుష్కరాలకు భారీ ఆదాయం

- 12 రోజుల్లో 2 కోట్లు దాటిన రాబడి

2లో..



## యుద్ధం ఆపడానికి ఉక్రెయిన్‌కు కండిషన్లు

- నాటో విషయంలో షరతులు పెట్టిన పుతిన్

2లో..



## 'అదృశ్య శత్రువులు'


- శుక్ర గ్రహం మాటున ప్రమాదకర గ్రహశకలాలు

2లో..

### తెలంగాణ కాంగ్రెస్‌ను

# లైట్ తీసుకుంటున్న అధిష్టానం

- ఢిల్లీ చుట్టూ ప్రదక్షణలు చేసినా పట్టించుకోరా.?



**హైదరాబాద్ / న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశంలో బీజేపీ జోరును తట్టుకుని మూడే మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అందులోనూ తెలంగాణలో మరే ఇతర పార్టీలతో పొత్తు లేకుండా రేవంత్ ప్రభుత్వం ఏర్పడింది. కూటమి కుంపట్లకు దూరంగా తెలంగాణలో అధికారం దక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ పరిస్దితి ఇప్పుడు ఢిల్లీ పెద్దల చుట్టూ ప్రదక్షణలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రేవంత్ పగ్గాలు చేపట్టిన తరువాత ఆరు గ్యారంటీలలో ఉచిత బస్సు,గ్యాస్ సబ్సిడీ, రైతు రుణమాఫీ ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారు. కానీ ఆ పథకాల నుంటి ఆశించిన స్దాయిలో అటు పార్టీకి, ఇటు ప్రభుత్వానికిక మైలేజ్ పొందలేక పోయారనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. దీనికి ప్రధాన కారంణం క్షేత్రస్థాయిలో పార్టీకి బ్రాండ్ అంబాసిడర్లుగా చెప్పుకునే పిసిసి కార్యవర్గమే ఇంకా ఏర్పాటు కాలేదు. పీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ బాధ్యతలు తీసుకుని తొమ్మిది నెలలు దాటినా, నేటికీ క్షేత్రస్థాయిలో కమిటీల నియామకం జరగలేదు. అలా అని తప్పు రాష్ట్ర పార్టీదా అంటే కాదు, ఇక్కడ లైట్లు వెలగాలంటే అక్కడ స్విచ్ నొక్కాలి. అలా ఢిల్లీలో స్విచ్ ఆన్ చేయించేందుకు హైదరాబాద్ నుంచి సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ ఛీఫ్ అనేక సార్లు ఢిల్లీ చుట్టూ తిరిగి తిరిగి విసిగిపోవాల్సిన పరిస్థితులొచ్చాయి. ఒక్కమాటలో చెప్పాలంటే తెలంగాణ కాంగ్రెస్ ను ఢిల్లీ పెద్దలు లైట్ తీసుకున్నారనే స్థాయిలో పరిస్థితులు చేరాయి.

### పీసీసీ కార్యవర్గం ఏర్పాటుతో తీవ్ర జాప్యం

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పీసీసీ కార్యవర్గంలో తమకూ చోటు దక్కుతుందని ఎన్నో ఆశలు పెట్టుకున్నవారి లిస్ట్ చాంతాడంత ఉంది. అయితే అందులో ఇప్పటికే వడపోతల తరువాత ఒక్కో పదవికి మూడు పేర్లు చప్పున లిస్ట్ సిద్దం చేసింది పీసీసీ. మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్న నాటి నుంచి రేపో మాపో పదవులు ప్రకటన రాబోతుందని కోటి ఆశలు పెట్టుకున్నవారు ఇప్పుడు నీరసించి విసిగిపోయారు.

2లో..



### పాక్ వెన్నులో వణుకు

# పుట్టించేలా

- సరిహద్దుల్లో మాక్ డ్రిల్స్

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రవాదుల దాడి అనంతరం భారత్- పాకిస్తాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. యుద్ధ వాతావరణం కొనసాగుతోంది. పాకిస్తాన్ భూభాగంపై నుంచి చొరబాట్లు సైతం చోటు చేసుకుంటోండటంతో భారత ఆర్మీ అప్రమత్తంగా ఉంటోంది. రెప్ప వాల్చకుండా పహారా కాస్తోంది. ఈ పరిణామాల మధ్య కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయాన్ని తీసుకుంది. పాకిస్తాన్ సరిహద్దుల్లో సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్స్ నిర్వహించనుంది. దీనికి తేదీని కూడా ఖరారు

2లో..

### మేడిగడ్డపై ఎన్ఎస్‌డీఏ రిపోర్ట్

# అంతా బూటకమే

- రైతులకు రేవంత్ క్షమాపణ చెప్పాలి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మేడిగడ్డ బ్యారేజీపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) ఇచ్చిన నివేదిక అంతా బూటకమని బీఆర్ఎస్ చెబుతున్న మాటే అక్షరాలా నిజమని తేలిపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రాజెక్టుపై కనీస పరీక్షలు నిర్వహించకుండా ఎన్డీఎస్ఏ తుది రిపోర్టు ఎలా ఇస్తుందని ప్రఖ్యాత నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ ప్రశ్నించడంతో ఈ నివేదిక తప్పులతడక అని రుజువైపోయింది అన్నారు. అశాస్త్రీయ నివేదికలతో బీఆర్ఎస్ నేతలపై బురదజల్లే ప్రయత్నం జరుగుతోందని కేటీఆర్ ఎక్స్ వేదికగా ఆరోపించారు. మేడిగడ్డపై ఇచ్చిన నివేదిక ఎన్ఎస్‌డీఏ నివేదిక కాదని, ఎన్డీయే నివేదిక అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలకు చెంపపెట్టు

'క్షేత్రస్థాయిలో కనీస పరీక్షలు చేయకుండానే ఎన్డీఎస్ఏ ఇచ్చిన నివేదికను ఎల్ అండ్ టీ సంస్థ తిరస్కరించడం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి పూర్తిగా చెంపపెట్టు లాంటిదే. గతంలో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ గంటల

2లో..

### చిన్నారులపై అఘాయిత్యాలు ఇంకా ఎంతకాలం?

- కడప జిల్లా ఘటనపై పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి



**అమరావతి (ప్రశ్న న్యూస్)** వైఎస్ఆర్ కడప జిల్లా మైలవరం మండలం కంబాలదిన్నె గ్రామంలో నాలుగు రోజుల క్రితం జరిగిన మూడేళ్ల చిన్నారిపై అత్యాచారం, హత్య ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అభం శుభం తెలియని పసిమొగ్గపై బంధువుగా చెప్పబడుతున్న వ్యక్తే ఈ ఘాతుకానికి పాల్పడటం సభ్య సమాజం సిగ్గుతో

2లో..

### ఏపీ, తెలంగాణ

# రెండు నాకు సమానమే

- టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు ప్రమాణస్వీకారం
- టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు ఏకగ్రీవ ఎన్నిక
- శాంతిభద్రతల పరిరక్షణే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం
- రాయలసీమ, ఉత్తరాంధ్ర సర్వతోముఖాభివృద్ధికి ప్రణాళికలు



**కడప (ప్రశ్న న్యూస్)** తెలుగుదేశం పార్టీ (టీడీపీ) జాతీయ అధ్యక్షుడిగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత 30 ఏళ్లుగా పార్టీ అధ్యక్ష బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆయన, కడపలో జరుగుతున్న టీడీపీ మహానాడు రెండవ రోజున మరోసారి ఈ పదవికి ఎంపికయ్యారు. పార్టీ ఎన్నికల కమిటీ ఛైర్మన్ వర్ల రామయ్య, చంద్రబాబుతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ముఖ్యమంత్రి పార్టీ శ్రేణులను ఉద్దేశించి కీలక ప్రసంగం చేశారు, రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రగతికి సంబంధించిన పలు అంశాలపై స్పష్టతనిచ్చారు.

2లో..

# కడపలో మహానాడు నిర్వహించడం సత్తా కాదు

*- చంద్రబాబుకు జగన్ సవాల్*



**అమరావతి (ప్రశ్న న్యూస్)** టీడీపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని జగన్ విమర్శించారు. కడపలో మహానాడు నిర్వహించడం సత్తా కాదని హామీలు అమలు చేయడం అసలైన సత్తా అన్నారు. వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ఎన్డీఏ ప్రభుత్వం రద్దు చేసిందని, దీనివల్ల ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని అన్నారు. రాష్ట్రంలో చట్టం మరియు శాంతిభద్రతలు క్షీణించాయని, టీడీపీ కార్యకర్తలు వైసీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందన్నారు. వైసీపీ స్థానిక సంస్థల ప్రతినిధులతో తాడేపల్లిలో సమావేశం అయ్యారు.

2లో..

### చదువుతోనే

# ఉన్నత శిఖరాలు సాధ్యం

- అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారమే రిజర్వేషన్లు అన్న రేవంత్ రెడ్డి
- ఎస్సీ, ఎస్టీలను పాలకులుగా మార్చింది కాంగ్రెస్సేనని వ్యాఖ్య
- మాజీ సీఎం ఇంట్లోవాళ్లకే ఉద్యోగాలు ఇచ్చుకున్నారు
- గత ప్రభుత్వం పేదలకు ఉద్యోగాలు ఇవ్వలేదని సీఎం విమర్శ
- ఉద్యోగ నియామకాలపై కుట్రలు జరుగుతున్నాయని ఆరోపణ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి అనుగుణంగానే రాష్ట్రంలో రిజర్వేషన్లను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని బాబూ జగ్జీవన్‌రామ్ భవన్‌లో జరిగిన గురుకుల అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీలను పాలకులుగా తీర్చిదిద్దిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఆయన పేర్కొన్నారు. చదువుకు ఉన్న ప్రాముఖ్యతను

2లో..

### తెలంగాణ బీజేపీ నేతలకు

# కిషన్ రెడ్డి వార్నింగ్

- కొందరు నేతలు వ్యక్తిగత ఎజెండాలతో పనిచేస్తున్నారని కిషన్ రెడ్డి అసహనం
- అనుమతి లేకుండా ప్రెస్ మీట్లు పెడితే కఠిన చర్యలని స్పష్టం
- పార్టీ కార్యాలయాన్ని వ్యక్తిగత ప్రయోజనాలకు వాడొద్దని సూచన
- బీజేపీ బాధ్యత గల పార్టీ అని, ప్రజల పక్షాన నిలవాలని పిలుపు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలోని పార్టీ నేతల తీరుపై కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. బుధవారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ముఖ్య నేతల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొందరు నేతలు వ్యక్తిగత ఎజెండాలతో పార్టీకి నష్టం కలిగించేలా వ్యవహరిస్తున్నారని

2లో..

# రైతుభరోసాపై బిగ్ అప్డేట్

- అనుకున్న సమయానికే నిధులు విడుదల చేస్తామన్న మంత్రి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో రైతులకు అందించే రైతు భరోసా పథకంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ప్రకటన చేశారు. ఇప్పటివరకు 3.5 ఎకరాల వరకు భూమి కలిగిన రైతులకు మాత్రమే ఈ పెట్టుబడి సాయం అందించగా మరో పది రోజుల్లో 4 ఎకరాలు లేదా అంతకంటే ఎక్కువ భూమి ఉన్న రైతుల ఖాతాల్లోనూ నిధులు జమ చేస్తామని మంత్రి వెల్లడించారు. ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వ రైతుబంధు పథకం స్థానంలో రైతు భరోసా పేరుతో ఈ పథకాన్ని అమలు చేస్తోంది. తాము అధికారంలోకి వస్తే ఎకరానికి రూ.15 వేలు చొప్పున ఏటా పెట్టుబడి సాయం

2లో..

## కాంగ్రెస్ నేతలతో ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి భేటీ

- పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్షలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, ప్రస్తుతం హైదరాబాద్‌లో పార్టీ నేతలతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. పార్టీ బలోపేతం, పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా పనితీరుపై ఆమె సమీక్షలు

2లో..

# మణిపూర్‌లో వరుసగా మూడు భూకంపాలు

## - అత్యధికంగా 5.2 తీవ్రతతో భూకంపం

**ఇంఫాల్ (ప్రశ్న న్యూస్)** ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో బుధవారం వరుస భూకంపాలు సంభవించాయి. స్వల్ప వ్యవధిలో మూడుసార్లు భూమి కంపించడంతో ప్రజలు కొంత ఆందోళనకు గురయ్యారు జాతీయ భూకంప అధ్యయన కేంద్రం (నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ) తెలిపిన వివరాల ప్రకారం, బుధవారం తెల్లవారుజామున 1:54 గంటలకు చురాచాంద్‌పూర్ జిల్లాలో మొదటి భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.2గా నమోదైంది. ఇది ఈరోజు సంభవించిన భూకంపాల్లోకెల్లా శక్తివంతమైనది.
ఆ తర్వాత, తెల్లవారుజామున 2:26 గంటలకు నోనెయ్ జిల్లాలో రెండోసారి భూమి కంపించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 2.5గా నమోదైంది. అనంతరం, ఉదయం 10:23 గంటలకు చురాచాంద్‌పూర్ జిల్లాలో మరోసారి భూమి కంపించింది. ఈసారి భూకంప తీవ్రత 3.9గా నమోదైందని జాతీయ భూకంప అధ్యయన కేంద్రం పేర్కొంది. వరుస భూ ప్రకంపనల నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను సమీక్షించారు. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం, ఈ భూకంపాల వల్ల ఎక్కడా ఎలాంటి ప్రాణ నష్టం గానీ, ఆస్తులకు నష్టం వాటిల్లినట్లుగానీ నివేదికలు అందలేదని అధికారులు స్పష్టం చేశారు. దీంతో స్థానిక ప్రజలు, అధికార యంత్రాంగం ఊరట చెందారు.

# కాళేశ్వరం పుష్కరాలకు భారీ ఆదాయం

## - 12 రోజుల్లో 2 కోట్లు దాటిన రాబడి

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాళేశ్వరంలో 12 రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగిన సరస్వతీ నది పుష్కరాలు గత సోమవారం (మే 26) సాయంత్రం 4 గంటలకు శాస్త్రోక్తంగా ముగిశాయి. ఈ పుష్కరాలకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఝార?ండ్ తదితర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి, కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్నారు. పుష్కరాల ముగింపు అనంతరం ఆలయ అధికారులు హుండీలను లెక్కించగా, భారీగా ఆదాయం సమకూరినట్లు వెల్లడించారు.పుష్కరాలు ప్రారంభమైన మే 15వ తేదీ నుంచి ప్రతీరోజూ వేలాది మంది భక్తులు కాళేశ్వరానికి పోటెత్తారు. తొలి మూడు రోజులు వేలల్లో ఉన్న భక్తుల సంఖ్య, ఆ తర్వాత రోజుకు లక్షకు పైగా పెరిగింది. దీంతో త్రివేణి సంగమ ప్రాంతం భక్తులతో కిటకిటలాడింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు, వివిధ పీఠాధిపతులు, స్వాములు ఈ పుష్కరాల్లో పాల్గొని పుణ్యస్నానాలు చేశారు. ప్రత్యేక పూజలు, హోమాలతో కాళేశ్వర క్షేత్రం 12 రోజుల పాటు ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది.

### ఆలయానికి భారీ ఆదాయం

పుష్కరాలు ముగిసిన తర్వాత సరస్వతి ఆలయంలోని పుష్కర హుండీలను, ఇతర హుండీలను ఆలయ సిబ్బంది లెక్కించారు. వరంగల్ సహాయ కమిషనర్ ఆర్. సునీత, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్. మహేశ్ పర్యవేక్షణలో ఈ లెక్కింపు జరిగింది. హుండీల పర్యవేక్షణాధికారి నందనం కవిత వెల్లడించిన వివరాల ప్రకారం, కాళేశ్వరం ఆలయానికి సరస్వతి పుష్కరాల 12 రోజులతో పాటు, మొత్తం 64 రోజుల కాలానికి హుండీల ద్వారా రూ.1,36,28,099 ఆదాయం వచ్చింది. దీనితో పాటు, పుష్కరాల సందర్భంగా గదుల కేటాయింపు ద్వారా రూ.1,71,000, హోమాల ద్వారా రూ.1,23,000, శీఘ్రదర్శనం టికెట్ల ద్వారా రూ.5,60,000, ప్రసాదాల విక్రయం ద్వారా రూ.1,38,36,552 ఆదాయం లభించింది. వీటన్నింటినీ కలిపి, మొత్తం 12 రోజుల పుష్కరాల ద్వారా ఆలయానికి రూ.2,83,18,651 ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు.
నగదుతో పాటు, భక్తులు కానుకగా సమర్పించిన 15 గ్రాముల మిశ్రమ బంగారం, 1 కిలో 750 గ్రాముల మిశ్రమ వెండి కూడా హుండీల ద్వారా లభించినట్లు నందనం కవిత వివరించారు.

### ఆర్టీసీకి కూడా లాభాలు

ఈ పుష్కరాల సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టీజీఎస్‌ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడిపింది. ఈ 12 రోజుల వ్యవధిలో ఆర్టీసీకి కూడా సుమారు రూ.8 కోట్ల ఆదాయం లభించడం విశేషం.

# యుద్ధం ఆపడానికి ఉక్రెయిన్‌కు కండిషన్లు

**మాస్కో (ప్రశ్న న్యూస్)** గత మూడేళ్లుగా కొనసాగుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి తెరదించే దిశగా కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ భీకర పోరును ఆపేందుకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తాజాగా అంగీకరించినట్లు తెలుస్తోంది. అయితే, ఇందుకు ఆయన పలు కఠినమైన షరతులు విధించినట్లు రాయిటర్స్ వార్తా సంస్థ తన కథనంలో పేర్కొంది. ఉక్రెయిన్ ఎట్టిపరిస్థితుల్లోనూ నాటో కూటమిలో చేరకూడదన్నది పుతిన్ ప్రధాన డిమాండ్‌గా ఉంది. నాటో విస్తరణను తక్షణమే నిలిపివేయాలని, ఈ మేరకు లిఖితపూర్వక హామీ ఇవ్వాలని ఆయన కోరుతున్నారు. ఉక్రెయిన్‌తో పాటు జార్జియా, మోల్డోవా వంటి మాజీ సోవియట్ దేశాలకు నాటో సభ్యత్వం ఇవ్వకూడదని కూడా స్పష్టం చేసినట్లు సమాచారం. వీటితో పాటు, ఉక్రెయిన్ తటస్థంగా వ్యవహరించాలని, రష్యాపై విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని, స్తంభింపజేసిన రష్యన్ ఆస్తుల సమస్యను పరిష్కరించాలని, ఉక్రెయిన్‌లోని రష్యన్ మాట్లాడే ప్రజలకు రక్షణ కల్పించాలని పుతిన్ షరతులు విధించినట్లు రాయిటర్స్ తెలిపింది. మరోవైపు, శాంతి చర్చల ప్రతిపాదనలు వస్తున్నప్పటికీ రష్యా దాడులు కొనసాగిస్తూనే ఉంది. ఉక్రెయిన్‌లోని సుమీ ప్రాంతంలో నాలుగు సరిహద్దు గ్రామాలను రష్యా సైన్యం స్వాధీనం చేసుకుంది. ఈ నేపథ్యంలో, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ కీలక ప్రతిపాదన చేశారు. పుతిన్‌తో ద్వైపాక్షిక చర్చలకు అంగీకారం కుదరకపోతే, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో కలిపి త్రైపాక్షిక చర్చలకు తాను సిద్ధమని ఆయన ప్రకటించారు. అదే సమయంలో, శాంతి ఒప్పందానికి ముందుకురాని రష్యాపై అమెరికా మరిన్ని కఠిన ఆంక్షలు విధించాలని జెలెన్స్కీ డిమాండ్ చేశారు.

# 'అదృశ్య శత్రువులు'

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** మన సౌర కుటుంబంలో భూమికి పొరుగున ఉన్న శుక్రగ్రహం సమీపంలో కొన్ని ప్రమాదకర గ్రహశకలాలు పరిభ్రమిస్తున్నాయని, అవి మన గ్రహానికి తీవ్ర ముప్పు తెచ్చిపెట్టగలవని శాస్త్రవేత్తలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సూర్యుడి ప్రచండమైన కాంతి వల్ల, భూమి నుంచి చూసినప్పుడు శుక్రగ్రహం అడ్డుగా ఉండటం వల్ల ఈ 'అదృశ్య శత్రువుల'ను గుర్తించడం అత్యంత కష్టతరంగా మారిందని వారు విశ్లేషిస్తున్నారు. ఈ గ్రహశకలాలు, శుక్రుడితో పాటు సూర్యుని చుట్టూ తిరుగుతున్నప్పటికీ, వాటి కక్ష్యలు అస్థిరంగా ఉండటం ప్రధాన సమస్య. ఈ అస్థిరత్వం కారణంగా, అవి తమ మార్గాన్ని మార్చుకుని అనూహ్యంగా భూమి కక్ష్య వైపు దూసుకువచ్చే ప్రమాదం పొంచి ఉంది. వీటిలో కొన్ని భారీ గ్రహశకలాలు (ఆస్టరాయిడ్లు) భూమిని ఢీకొంటే, పెద్ద నగరాలు సైతం ధ్వంసమయ్యేంత వినాశనం సంభవించవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భూమికి అత్యంత సమీపానికి వచ్చిన తర్వాతే వీటిని గుర్తించే అవకాశం ఉండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. శాస్త్రవేత్తలు ముఖ్యంగా 2020 ఎస్‌బి, 524522 వంటి గ్రహశకలాలను అత్యంత ప్రమాదకరమైనవిగా గుర్తించారు. ఇవి పరిమాణంలో వందల మీటర్ల వ్యాసం కలిగి, భూమికి సమీపంగా వస్తున్నాయి. శుక్రగ్రహం సృష్టించే 'బ్లైండ్ స్పాట్' (దృష్టికి అందని ప్రాంతం) వల్ల, ఈ అంతరిక్ష శిలలను ముందే పసిగట్టడం భూ-ఆధారిత టెలిస్కోపులకు సవాలుగా మారింది. ఈ నేపథ్యంలో, శుక్రుని కక్ష్యా ప్రాంతాన్ని నిశితంగా పరిశీలించి, అక్కడ దాగివున్న గ్రహశకలాలను కనుగొనడానికి ప్రత్యేక అంతరిక్ష యాత్రలు చేపట్టాలని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. ముందస్తు గుర్తింపు వ్యవస్థలను మెరుగుపరచడం ద్వారానే, సంభావ్య ప్రమాదాల నుంచి భూమిని కాపాడుకోవడానికి అవసరమైన చర్యలు చేపట్టేందుకు సమయం లభిస్తుందని వారు నొక్కి చెబుతున్నారు.

# చదువుతోనే ఉన్నత శిఖరాలు సాధ్యం

నొక్కిచెబుతూ, "చాలామంది మహనీయులకు గుర్తింపు తెచ్చింది కులం కాదు, చదువు మాత్రమే. ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే చదువుతోనే సాధ్యమవుతుంది" అని సీఎం అన్నారు. సమాజంలో నెలకొన్న రుగ్మతలు, అసమానతలను నిర్మూలించాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. కోఠిలోని మహిళా కళాశాలకు వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టి గౌరవించుకున్నామని గుర్తుచేశారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తున్నామని తెలిపారు. ఒక విద్యార్థి చదువు, ఆరోగ్యం బాగుండాలంటే, వారు చదువుకునే పరిసరాలు, మౌలిక సదుపాయాలు కూడా అంతే ముఖ్యమని సీఎం వ్యాఖ్యానించారు. గత పాలకుల వైఖరిని విమర్శిస్తూ, "ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లలకు చదువులు వద్దని, వారు కులవృత్తులు మాత్రమే చేసుకోవాలని గత పాలకులు భావించారు. దళితులు, బీసీలు గొర్రెలు, బర్రెలు, చేపలు పెంచుకుంటూ ఉండాలన్నట్లుగా మాజీ సీఎం వ్యవహరించారు" అని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని ఆశించిన యువత ఆశలపై గత ప్రభుత్వం నీళ్లు చల్లిందని ఆయన విమర్శించారు. "మాజీ ముఖ్యమంత్రి తన ఇంట్లో ఉద్యోగాలు ఇప్పించుకున్నారు గానీ, రాష్ట్రంలోని పేదలకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదు. తన ఇంట్లో వాళ్లు ఒక చోట ఓడిపోతే మరోచోట పదవులు ఇచ్చి ఉద్యోగాలు ఇప్పించారు" అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. అయినప్పటికీ, ఇంకా లక్షలాది మంది యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయకుండా కొందరు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. "నోటిఫికేషన్ వచ్చిన మరుక్షణమే కొందరు కోర్టుల్లో కేసులు వేస్తున్నారు. ఆరు నెలలు కూడా విరామం లేకుండా వాళ్ల ఉద్యోగాలు భర్తీ చేసుకుంటున్నారు. విద్యార్థులకు మాత్రం సంవత్సరాల తరబడి ఉద్యోగాలు దక్కకుండా చేస్తున్నారు" అని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తెలంగాణ కాంగ్రెస్‌ను లైట్ తీసుకుంటున్న అధిష్ఠానం

స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గరపడుతున్నా కనీసం ప్రచార కమిటీ నియామకం కూడా జరగలేదు. ఆర్టీసీ, సివిల్ సప్లయ్ కార్పొరేషన్లు వంటి రాష్ట్ర స్థాయి పదవుల నుంచి మార్కెటింగ్ కమిటీ చైర్మన్లు, లైబ్రరీ చైర్మన్లు ఇలా నామిటేటెడ్ పోస్టుల ఊసేలేదు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సర్పంచి టూ జెడ్ పీ చైర్మన్ వరకూ ఏ ఒక్కరి పేర్లు ఖరారు చేయలేదు. సీఎం రేవంత్ రెడ్డితోపాటు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సైతం అనేకసార్లు ఢిల్లీ పెద్దలను కలిసేందుకు వెళ్లారు. పీసీసీ కార్యవర్గం లిస్ట్‌కు ఆమోదం కోసం అందుబాటులో ఉన్న పెద్దలను కలిసినా ఫలితం లేదు. ఇంకా స్విచ్ నొక్కాలంటే సమయం పడుతుందని ఢిల్లీ నుంచి వెనక్కి పంపేశారు.

### మంత్రివర్గ విస్తరణపై ఢిల్లీ చిన్నచూపు

రేవంత్ రెడ్డి సిఎం పదవి చేపట్టి ఏడాదిన్నర దాటినా, మంత్రివర్గ విస్తరణ మాత్రం అతి పెద్ద టాస్క్‌గా మారింది. తెలంగాణలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చినప్పుడు పడ్డ కష్టాలకంటే మంత్రివర్గ విస్తరణ కోసం పడుతున్న ఇబ్బందులు, ఎదుర్కొంటున్న అవమానాలే ఎక్కువైయ్యాయనే టాక్ నడుస్తోంది. తెలంగాణ క్యాబినెట్‌లో మొత్తం 18 మంత్రి పదవులకుగానీ సిఎంతో కలపి మొత్తం 12 మంత్రి పదవులు భర్తీ అయ్యాయి. మరో ఆరు శాఖలు ఏడాదిన్నరగా ఎదురు చూస్తున్నాయి. ఇప్పటికే ఆశావాహుల లిస్ట్ తో ఢిల్లీ చుట్టూ సిఎం రేవంత్ రెడ్డి ఎక్కే ఫ్లైట్, దిగే ఫ్లైట్ అంటూ ఎంత తిరిగినా అధిష్ఠానం పెద్దల నుంచి రేవంత్ లిస్ట్‌కు ఆమోదం దొరకలేదు. తాజాగా ఖర్గే అందుబాటులో లేరని వెనక్కు పంపించేశారు. గతంలో వెళ్లినా రాహుల్ ఉంటే కేసీ వేణుగోపాల్ ఉండరు, వాళ్లిద్దరూ ఉంటే మరొకరు ఉండరు. ఇప్పటికే ప్రతిపక్షాలు రేవంత్ ఢిల్లీ పర్యటనపై సెటైర్లు వేస్తూ ఓ రేంజ్ లో మాటల తూటాలు పేలుస్తున్నారు. వారి మాటలకు మరింత బలం చేకూరేలా ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలూ వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ పరిణామాలు చూస్తుంటే, తెలంగాణ కాంగ్రెస్ ను ఢిల్లీ పెద్దలు లైట్ తీసుకున్నారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉంటే పదేళ్ల పాటు పార్టీ కోసం శ్రమించి, తీరా అధికారంలోకి వచ్చినా ఆశించిన పదవులు అందకపోవడంతో కింది స్థాయి క్యాడర్ లో నిస్తేజం నెలకొటుందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

# పాక్ వెన్నులో వణుకు పుట్టించేలా

చేసింది. నేడు సాయంత్రం 5 గంటలకు భారత్‌- పాక్ సరిహద్దు పొడవునా ఈ మాక్ డ్రిల్స్ ఉంటాయి. బ్లాక్ అవుట్ సైతం చేపడతారు. కేంద్ర పాలిత ప్రాంతం జమ్మూ కాశ్మీర్ తో పాటు నాలుగు రాష్ట్రాలు హర్యానా, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్ పాకిస్తాన్ సరిహద్దులను పంచుకుంటోన్న విషయం తెలిసిందే. ఆయా రాష్ట్రాలన్నింట్లోనూ నేడు సాయంత్రం 5 గంటలకు ఈ పూర్తిస్థాయి సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్స్ ను కేంద్ర ప్రభుత్వం నిర్వహించనుంది. జమ్మూ కాశ్మీర్ లో నియంత్రణ రేఖతో పాటు అంతర్జాతీయ సరిహద్దు పొడవునా మాక్ డ్రిల్స్ నిర్వహిస్తుంది భారత ఆర్మీ. అచ్చంగా పూర్తిస్థాయి యుద్ధాన్ని పోలిన విధంగా ఉండబోతోందిది. ఆర్మీ, వాయుసేన, నౌకాదళం ఇందులో పాల్గొంటుంది. గుజరాత్ వరకు నేవీ మాక్ డ్రిల్స్ ఉంటాయి. ఇక మిగిలిన చోట్ల ఆర్మీ, వైమానిక దళం భాగస్వామ్యమౌతుంది. శతృవులు ఎదురుగా నిల్చున్నప్పుడు వారిని ఎలా ఎదుర్కోవాలి.? అత్యవసర పరిస్థితులను ఎలా అధిగమించాలి.? కుటుంబాన్ని ఎలా రక్షించుకోవాలి.? గాయపడ్డ వారిని ఆసుపత్రులకు ఎలా తరలించాలి.? వారికి అవసరమైన రవాణా ఎలా అందుబాటులో ఉంచాలి.? అనే అంశాలపై ఆ మాక్ డ్రిల్ సాగుతుంది.వైమానిక దాడి హెచ్చరిక వ్యవస్థల ప్రభావాన్ని అంచనా వేయడం, వైమానిక దళంతో హాట్‌లైన్/రేడియో కమ్యూనికేషన్ లింక్‌ల నిర్వహణ, కంట్రోల్ రూమ్స్, షాడో కంట్రోల్ రూమ్‌లతో అనుసంధానం కావడం, దాడి జరిగినప్పుడు తమను తాము రక్షించుకోవడం, క్రాష్ బ్లాక్ అవుట్‌లో ఎలా వ్యవహరించాలి, అగ్నిమాపక- రెస్క్యూ ఆపరేషన్లల్లో ఎలా పాల్గొనాలి వంటివి ఇందులో నేర్పిస్తారు. పాకిస్తాన్ తో యుద్ధ సమయంలో దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 244 జిల్లాల్లో ఈ సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ ను నిర్వహించింది కేంద్ర ప్రభుత్వం. సివిల్ డిఫెన్స్ వార్డెన్లు, హోమ్ గార్డులు, ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ క్యాండిడేట్లు, వలంటీర్లు, నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ సభ్యులు, వివిధ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులను ఇందులో భాగస్వామ్యులయ్యారు. ఇప్పుడు తాజాగా అలాంటి మాక్ డ్రిల్స్ ను ఏకంగా పాకిస్తాన్ సరిహద్దుల్లో నిర్వహించబోతోండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. బ్లాక్ అవుట్స్ సైతం చేపడతామని కేంద్రం వెల్లడించింది. సరిహద్దు గ్రామాల ప్రజలకు ముందుగానే దీనిపై సమాచారం ఇస్తామని, వారిని అప్రమత్తం చేస్తామని పేర్కొంది.

# ఏపీ, తెలంగాణ రెండు నాకు సమానమే

### కార్యకర్తలే పార్టీకి బలం, బలగం

ముందుగా, తనను ఏకగ్రీవంగా ఎన్నుకుని గురుతర బాధ్యతను అప్పగించిన పార్టీ నేతలు, కార్యకర్తలందరికీ చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. "తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అసలైన బలం, బలగం" అని ఆయన ఉద్ఘాటించారు. కడప మహానాడు విజయవంతం కావడం పట్ల, ఉత్సాహంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. ఈ మహానాడులో ఆరు తీర్మానాలు, అర్థవంతమైన చర్చల ద్వారా రాబోయే 40 ఏళ్లకు ప్రణాళికలు రచించుకున్నామని, ప్రపంచపటంలో తెలుగుజాతిని అగ్రస్థానంలో నిలబెట్టే సత్తా ఒక్క తెలుగుదేశం పార్టీకే ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మహానాడుకు ప్రకృతి కూడా సహకరించిందని పేర్కొన్నారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసి, సైబరాబాద్‌ను సృష్టించింది టీడీపీయేనని, ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు రెండూ తనకు సమానమేనని చంద్రబాబు అన్నారు. 47 ఏళ్లుగా ఆదరించిన ఆంధ్రప్రదేశ్ రుణం తీర్చుకోవాలనే రాత్రింబవళ్లు శ్రమిస్తున్నానని, రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరందించి రైతుల రుణం తీర్చుకోవడమే తన లక్ష్యమని పునరుద్ఘాటించారు. అమరావతిని ప్రజారాజధానిగా నిర్మించేందుకు ప్రాజెక్టులను పట్టాలెక్కించామని, తన హైకమాండ్ అయిన కార్యకర్తలు, ప్రజల ఆశీస్సులతో ఒక్కొక్కటిగా అన్నీ సాధిస్తామని చెబుతూ చంద్రబాబు తన ప్రసంగాన్ని ముగించారు.

### శాంతిభద్రతల పరిరక్షణ - గంజాయిపై ఉక్కుపాదం

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లపాటు ప్రజల ఆస్తులకు రక్షణ కరువైందని, గంజాయి, డ్రగ్స్ వంటివి విచ్చలవిడిగా రాజ్యమేలాయని ఆరోపించారు. "వైసీపీ హయాంలో ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి సాగు ఒక కుటీర పరిశ్రమగా మారింది. గత ప్రభుత్వ అధినేతే తన బాబాయ్‌ను హత్య చేయించి, ఆ నిందను నాపై మోపే ప్రయత్నం చేశారు," అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నక్సలిజం, ఫ్యాక్షనిజం, రౌడీయిజాన్ని రూపుమాపిన ఘనత టీడీపీదేనని గుర్తుచేశారు. "శాంతిభద్రతల విషయంలో ఎవరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దు. తప్పు చేసిన వారు ఎంతటివారైనా సరే, కఠినంగా శిక్షిస్తాం, చండశాసనుడిలా వ్యవహరిస్తా" అని హెచ్చరించారు.

### రాయలసీమ సస్యశ్యామలం - జలవనరుల అభివృద్ధి

రాయలసీమను కరవు సీమగా, ఎడారి సీమగా మారనీయబోమని చంద్రబాబు హామీ ఇచ్చారు. తెలుగుగంగ, హంద్రీనీవా, గాలేరు నగరి వంటి ప్రాజెక్టులకు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారని, తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత వాటిని మరింత ముందుకు తీసుకెళ్లానని తెలిపారు. ఉద్యాన పంటలతో అనంతపురం జిల్లా నేడు ఆర్థికంగా ముందంజలో ఉండటానికి టీడీపీ ప్రభుత్వ కృషే కారణమన్నారు. ఈ ఏడాది రాయలసీమ నీటి ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.3,800 కోట్లు కేటాయించామని, పోలవరం తర్వాత అత్యధిక నిధులు ఖర్చు చేస్తున్న ప్రాజెక్టు హంద్రీనీవానే అని వివరించారు. వెలిగొండ ప్రాజెక్టును కూడా ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తామన్నారు.

# కడపలో మహానాడు నిర్వహించడం సత్తా కాదు

"జగనన్న 2.0"గా తిరిగి రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని, కార్యకర్తలను రక్షించడానికి, బలోపేతం చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. టీడీపీ ప్రభుత్వం వైసీపీ కార్యకర్తలపై దాడులు, భయాందోళన సృష్టిస్తోందని, కానీ పార్టీ దృఢంగా నిలబడుతుందని అన్నారు. వైసీపీ నాయకులను గ్రామస్థాయిలో ప్రజలతో సంబంధాలను బలోపేతం చేయాలని, ఎన్డీఏ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీని సన్నద్ధం చేయడానికి స్థానిక నాయకులతో సమన్వయం, సమావేశాలను కొనసాగించాలని ఆదేశించారు. ర్టీలోని అంతర్గత సమస్యలను పరిష్కరించడానికి, కార్యకర్తల ఆత్మవిశ్వాసాన్ని పెంచడానికి కృషి చేయాలని నొక్కి చెప్పారు.గొల్లప్రోలు ప్రాంతంలో వైసీపీ ఓటు బ్యాంకును బలోపేతం చేయడానికి, స్థానిక సమస్యలపై దృష్టి సారించాలని జగన్ నాయకులకు సూచించారు. అనంతపురంలోని పెనుకొండలో వైసీపీ గతంలో గెలిచినప్పటికీ, ఇటీవలి ఎన్నికల్లో టీడీపీ ఆధిపత్యం చెలాయించింది. ఈ ప్రాంతంలో పార్టీని పునరుద్ధరించడానికి, స్థానిక నాయకులతో సమన్వయం పెంచాలని జగన్ ఆదేశించారు. గొల్లప్రోలులో రైతుల సమస్యలు, పెనుకొండలో ఉపాధి అవకాశాలు, రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ పథకాల రద్దు వంటి అంశాలపై చర్చ జరిగింది. ఈ సమస్యలను ప్రజల ముందుకు తీసుకెళ్లాలని జగన్ సూచించారు. చంద్రబాబు మహానాడులో చేసిన "కోవర్టులు", "హత్యా రాజకీయాలు" ఆరోపణలను తిరస్కరించారు. ఈ ఆరోపణలు రాజకీయ లబ్ధి కోసం చేసినవని, వీరయ్య చౌదరి హత్యలో వైసీపీకి సంబంధం లేదని స్పష్టం చేశారు. స్థానిక నాయకులు జగన్ ఆదేశాలను అమలు చేయడానికి సన్నద్ధమవుతున్నట్లు తెలిపారు. వారు గ్రామస్థాయిలో టీడీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించే కార్యక్రమాలను ప్రారంభిస్తామని చెప్పారు. పెనుకొండలో వైసీపీ నాయకులు, టీడీపీ ప్రభుత్వం అనంతపురం జిల్లాలో అభివృద్ధి పనులను నిర్లక్ష్యం చేస్తోందని, ఈ అంశాన్ని ప్రజల ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. స్థానిక ఎన్నికల కోసం సన్నద్ధం చేయడంలో కీలకమైన భాగం. టీడీపీ-ఎన్డీఏ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడం, కార్యకర్తలను రక్షించడం, మరియు స్థానిక సమస్యలను ప్రజల ముందుకు తీసుకెళ్లేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారు.

## చిన్నారులపై అఘాయిత్యాలు

# ఇంకా ఎంతకాలం?

తలదించుకోవాల్సిన విషయమని ఆయన బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వార్త తన హృదయాన్ని తీవ్రంగా కలచివేసిందని, సమాజంగా మనం ఎక్కడ విఫలమవుతున్నామనే ప్రశ్న మన ముందు నిలిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారులపై అఘాయిత్యాలు ఇంకా ఎంతకాలం? యావత్ సమాజం తలదించుకునే ఆకృత్యానికి పాల్పడిన అటువంటి నరరూప మృగాళ్ళను కఠినంగా శిక్షించాలి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటన వివరాలను అధికారుల ద్వారా తెలుసుకున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. "గతంలో కథువాలో ఆసిఫా అనే చిన్నారిపై జరిగిన దారుణమైన అఘాయిత్యం, హత్య ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది. అప్పుడు కూడా రోడ్డుపైకి వచ్చి పోరాటం చేశాను. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని బలంగా కోరుకున్నాను. అయినా మళ్లీ ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయంటే, నిందితుల్లో చట్టం నుంచి తప్పించుకోవచ్చనే ధీమా కారణం కావొచ్చు" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ దారుణానికి పాల్పడిన కిరాతకుడిని పోలీసులు ఇప్పటికే అరెస్టు చేసి, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి పూర్తిస్థాయి దర్యాప్తు చేస్తున్నారని పవన్ కల్యాణ్ వెల్లడించారు. నిందితుడికి అత్యంత కఠినంగా శిక్ష పడేలా చూడాలని, భవిష్యత్తులో ఇలాంటి పైశాచిక చర్యలకు పాల్పడాలంటేనే భయం పుట్టేలా చర్యలు తీసుకోవాలని న్యాయశాఖ, పోలీస్ శాఖ ఉన్నతాధికారులను, డీజీపీని, హోంశాఖ మంత్రి అనిత గారిని ఆయన కోరారు. చిన్నారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన పవన్ కల్యాణ్, నిందితులకు కఠిన శిక్ష పడేలా కూటమి ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందని హామీ ఇచ్చారు. చిన్నారులపై జరుగుతున్న ఇలాంటి అఘాయిత్యాలకు అడ్డుకట్ట వేయడానికి సమాజం మొత్తం మేల్కోవాల్సిన అవసరం ఉందని, దోషులకు కఠిన శిక్షలు విధించడం ద్వారానే భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలను నివారించగలమని ఆయన అభిప్రాయపడ్డారు.

# మేడిగడ్డపై ఎన్ఎస్‌డీఏ రిపోర్ట్ అంతా బూటకమే

వ్యవధిలో ఇచ్చిన ప్రాథమిక నివేదిక నుంచి, ఏడాదిన్నర దాకా సాగదీసిన తరువాత ఇటీవల సైతం ఎన్ఎస్‌డీఏ ఇచ్చిన తుది నివేదిక వరకూ రెండింటిలోనూ అడుగడుగునా వ్యత్యాసాలు ఉన్నాయని, పొంతనలేని అంశాలు ఆ రిపోర్టు డొల్లతనాన్ని బయటపెట్టింది.

### రేవంత్ అసమర్థత, చేతకానితనానికి నిదర్శనం

ఈ విధంగా పనికిరాని రిపోర్టును పట్టుకుని ఎన్డీఎస్ఏ నివేదికనే తమకు ప్రామాణికమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం వారి అసమర్థతకు, చేతకానితనానికి నిదర్శనం. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కి పేరొస్తుందని రాజకీయ కక్షతోనే ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అయిన కాళేశ్వరంను పక్కనపెట్టి సీఎం రేవంత్ రెడ్డి పాపం చేశారు. ఇప్పటికే సీఎం రేవంత్ నిర్వాకం వల్ల ఏడాదిన్నరగా తెలంగాణలో లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయాయి. దాంతో 500 మందికి పైగా అన్నదాతలు ఆత్మహత్య చేసుకున్నారు.

### మేడిగడ్డను కోల్డ్ స్టోరేజీలోకి నెడుతున్నారు

పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్ కొట్టుకుపోయినా వేగంగా పునరుద్ధరించిన విషయం మరిచిపోయారు. మేడిగడ్డ విషయంలో మాత్రం 18 నెలలుగా మొత్తం ప్రాజెక్టునే కోల్డ్ స్టోరేజీలోకి నెట్టడం దుర్మార్గం. గత అసెంబ్లీ ఎన్నికల వేళ బీఆర్ఎస్ ప్రభుత్వంపై బురద జల్లేందుకు బీజేపీ, కాంగ్రెస్ కుట్రలు చేశాయి. అదే విధంగా ఇటీవల జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభను దెబ్బతీయాలని మేడిగడ్డ బ్యారేజీ తుది నివేదిక పేరిట కొత్త డ్రామాకు తెరతీశారు. ప్రాజెక్టు ప్లాన్ నుంచి నిర్మాణ నాణ్యత వరకూ అడుగడుగునా ఎక్కడా రాజీ పడకుండా కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరం. ఇకనైనా మేడిగడ్డ బ్యారేజీపై బురదజల్లడం మాని, ఎల్ అండ్ టీ అభ్యంతరాలకు తెలంగాణ ప్రభుత్వంగానీ, ఎన్డీఎస్ఏ సమాధానం చెప్పాలని' కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో మేడిగడ్డ కుంగుబాటు అంశం బయటకు రావడంతో బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల్లో ప్రతికూలంగా మారిందని ఆ పార్టీ నేతలు పలుమార్లు చెప్పారు. సరైన నివేదిక కాదని కేటీఆర్ మరోసారి ఆరోపించారు.

# తెలంగాణ బీజేపీ నేతలకు కిషన్ రెడ్డి వార్నింగ్

మండిపడ్డారు. ఇకపై ఇటువంటి ధోరణులను సహించేది లేదని, గీత దాటితే కఠిన చర్యలు తప్పవని ఆయన గట్టిగా హెచ్చరించారు. పార్టీ కార్యాలయాన్ని కొందరు తమ వ్యక్తిగత అవసరాలకు, ప్రచారాలకు వాడుకుంటున్నారని, ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. పార్టీ ఆఫీసులో కేవలం పార్టీ విధానాలకు అనుగుణంగానే మాట్లాడాలని, పార్టీ ప్రయోజనాలను దెబ్బతీసేలా ఎవరూ ప్రవర్తించకూడదని ఆయన సూచించారు.ముఖ్యంగా, నేతలు ఇష్టానుసారంగా ప్రెస్ మీట్లు నిర్వహించి, వ్యక్తిగత దూషణలకు దిగడంపై కిషన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకమీదట పార్టీ నాయకులు ఎవరైనా ప్రెస్ మీట్ పెట్టాలంటే కచ్చితంగా ముందస్తు అనుమతి తీసుకోవాల్సిందేనని ఆయన తేల్చి చెప్పారు. ఈ నిబంధన తనతో సహా పార్టీలోని ప్రతి ఒక్కరికీ వర్తిస్తుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ నాయకులు హుందాగా ప్రవర్తించాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు. భారతీయ జనతా పార్టీ అంటే సమాజంలోని అన్ని వర్గాలకు చెందిన బాధ్యత గల పార్టీ అని కిషన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా ప్రజలు పార్టీ కార్యాలయాన్ని ఆశ్రయిస్తున్నారని, అలాంటి వారికి న్యాయం జరిగేలా నేతలు పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై దృష్టి సారించకుండా, అనవసర వివాదాలు సృష్టిస్తూ, వ్యక్తిగత దూషణలకు పాల్పడితే పార్టీ చూస్తూ ఊరుకోదని ఆయన మరోసారి హెచ్చరించారు. నేతలందరూ సమష్టిగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కిషన్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.

# రైతుభరోసాపై బిగ్ అప్డేట్

అందిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు రైతులకు హామీ ఇచ్చింది. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేకపోవడంతో ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని తర్వాత ప్రకటించింది. ఈ నిధులను ఎకరాకు రూ.6 వేలు చొప్పున రెండు విడతలుగా (ఖరీఫ్, రబీ) రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్నారు. ఇప్పటివరకు 3.5 ఎకరాల వరకు భూమి ఉన్న రైతులకు సుమారు రూ. 4,000 కోట్లను ప్రభుత్వం ఇప్పటికే జమ చేసింది. తాజా ప్రకటనతో భూమి పరిమితిని పెంచడం ద్వారా మరింత మంది రైతులు ఈ పథకం కింద లబ్ధి పొందనున్నారు. అంటే దాదాపు 4 ఎకరాల నుంచి 10 ఎకరాలలోపు భూమి ఉన్న రైతులకు ఈ నిధులు జమ చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇది రాష్ట్రంలోని సన్నకారు, చిన్నకారు రైతుల ఆర్థిక భారాన్ని తగ్గించి పంట పెట్టుబడులకు చేయూతనిస్తుంది. రాష్ట్రంలో ఇటీవల కురుస్తున్న వర్షాల నేపథ్యంలో తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు హామీ ఇచ్చారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని ఆయన భరోసా కల్పించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా వేగవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.అంతేకాకుండా రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు త్వరలోనే ఆయిల్ పామ్ మిల్లును ఏర్పాటు చేస్తామని మంత్రి ప్రకటించారు. రైతులు సాంప్రదాయ పంటలైన వరి, మొక్కజొన్నలకే పరిమితం కాకుండా మార్కెట్ డిమాండ్ ఉన్న కొత్త పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ఆయిల్ పామ్, ఇతర ఉద్యాన పంటల సాగుతో రైతులు అధిక ఆదాయం పొందవచ్చని, దీనికి అవసరమైన సాంకేతిక సాయం, మార్కెటింగ్ సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని మంత్రి స్పష్టం చేశారు. ఇది రైతుల ఆదాయాన్ని పెంచడమే కాకుండా, వ్యవసాయ వైవిధ్యాన్ని ప్రోత్సహిస్తుంది.

## కాంగ్రెస్ నేతలతో ఏఐసీసీ

# ఇన్‌ఛార్జ్ మీనాక్షి భేటీ

జరుపుతున్నారు. హైదర్‌గూడలోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయం ఈ సమీక్షలకు వేదికైంది. పార్లమెంట్ నియోజకవర్గాల ప్రాతిపదికన జరుగుతున్న ఈ భేటీలలో మంత్రులు, శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులతో ఆమె చర్చలు జరుపుతున్నారు. పార్టీ కార్యక్రమాల అమలు, ప్రజా సమస్యలపై స్పందన వంటి అంశాలపై ప్రధానంగా చర్చిస్తున్నట్లు సమాచారం. బుధవారం నాడు మీనాక్షి నటరాజన్ వివిధ లోక్‌సభ నియోజకవర్గాల నేతలతో సమావేశమయ్యారు. ఇందులో భాగంగా ఆదిలాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, నిజామాబాద్, జహీరాబాద్, మెదక్, మల్కాజ్‌గిరి స్థానాలపై దృష్టి సారించారు.

ఈ సమావేశాలలో ఆయా నియోజకవర్గాల పరిధిలోని తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ కార్యకర్తల అభిప్రాయాలు, భవిష్యత్ కార్యాచరణపై నేతల నుంచి వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలోని కాంగ్రెస్‌ఎమ్మెల్యేలతో పాటు, గత ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులతో కూడా మీనాక్షి నటరాజన్ విడివిడిగా సమావేశమై చర్చించనున్నారు. ఈ విస్తృత స్థాయి సమీక్షల ద్వారా క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితిని అంచనా వేసి, తదుపరి చర్యలకు రూపకల్పన చేయనున్నట్లు తెలుస్తోంది.

# పేదల ఇంటి కలను నెరవేర్చే దిశగా
# ప్రభుత్వం ముందడుగు వేస్తోంది

- మిడ్ మానేరు బాధితులకోసం త్వరలో మరో వెయ్యి ఇండ్లు
- మండలంలో 709 లబ్దిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలు అందజేత
- చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం
- 30 రోజుల్లోగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలి
- స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా రూ.1లక్ష రుణం
- ఇసుక ఉచితం-దళారీ వ్యవస్థకు అడ్డుకట్ట - జిల్లా కలెక్టర్ : సందీప్ కుమార్ ఝా








బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, చొప్పదండి నియోజకవర్గం,బోయినిపల్లి మండలానికి చెందిన 709 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వుల పత్రాలను ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు."పేదలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ, వారి కలలైన సొంత ఇంటిని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది," అని చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. బోయినిపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాల మైదానంలో రెండో విడతగా 709 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పేదలకు సొంత స్థలంలో ఇండ్లు మంజూరు చేయడం చాలా సంతోషకరమైన విషయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. "ఇటీవలి కాలంలో బాధిత మహిళ ఇల్లు మంటలతో కాలిపోయిన నేపథ్యంలో వెంటనే రూ. 50 వేలు, విద్యుత్ ప్రమాదంలో మరణించిన కుటుంబానికి సాయంగా కలెక్టర్ చర్యలు మానవీయతకు నిదర్శనం," అని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఒక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని తెలిపారు. మిడ్ మానేరు ప్రాజెక్ట్ బాధితులకు త్వరలో మరో 1000 ఇండ్లు మంజూరు చేయనున్నట్లు చెప్పారు. బోయినిపల్లి మండలంలో ఇప్పటికే 4,153 మంది రైతులకు రూ. 36.63 కోట్ల రుణ మాఫీ జరిగిందని గుర్తు చేశారు. అనంతరం లిజిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూలిలి లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని 30 రోజుల్లో ప్రారంభించాల్సిన అవసరం ఉందని, లేకపోతే ఇండ్ల మంజూరు రద్దయ్యే అవకాశం ఉంటుందని హెచ్చరించారు.ఇళ్ల నిర్మాణం 400 నుంచి 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో మాత్రమే ఉండాల్సిందిగా స్పష్టం చేశారు. నాలుగు దశల్లో మొత్తం రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందించనున్నట్లు వివరించారు:

- **బేస్మెంట్ పూర్తయితే – 1 లక్ష**
- **గోడల నిర్మాణం అనంతరం – 1 లక్ష**
- **స్లాబ్ నిర్మాణం అనంతరం – 2 లక్షలు**
- **ఇంటి నిర్మాణం పూర్తి తర్వాత – 1 లక్ష**

పెట్టుబడి లేని లబ్ధిదారులకు, స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ?1 లక్ష రుణం అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇసుకను ఉచితంగా అందుబాటులో ఉంచుతామని, ఎలాంటి దళారీ వ్యవస్థ లేకుండానే నిధులు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ కాబోతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లేష్ యాదవ్, పిఏసిఎస్ చైర్‌పర్సన్ వెంకట రామారావు,సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్, నాయకులు కూస రవీందర్, వన్నెల రమణారెడ్డి, ఏనుగుల కనుకయ్య, సురేందర్ రెడ్డి, పర్లపల్లి వేణుగోపాల్, ఉపేందర్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు,సెజ్ సంచాలకులు సుధాకర్, పిడి హౌసింగ్ శంకర్, ఎంపీడీవో జయశీల, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆ ఆరు అంశాలతో తెలుగు ప్రజానీకానికి విశ్వఖ్యాతి

- స్వర్గీయ ఎన్టీఆర్ కు ఘనంగా నివాళులు
- రెండో రోజు అట్టహాసంగా ప్రారంభమైన మహానాడు
- భారీగా తరలివచ్చిన తెదేపా నేతలు , శ్రేణులు
- తెదేపా కార్యకర్తలతోనే పచ్చ జెండా రెపరెపలు
- ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం
- ఆ ఆరు అంశాలే గేమ్ చేంజర్ గా మారిపోతుంది
- **రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

**కడప (బ్రహ్మంగారిమఠం )** రెండో రోజు తెలుగుదేశం పార్టీ తలపెట్టిన మహానాడు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి ఈ సందర్భంగా ఆ ఆరు అంశాలపై (శాసనాలు) ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహానాడు వేదికపై నుండి ప్రసంగించారు. ఆరు శాసనాల ద్వారా తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు మారిపోతుందన్నారు. ఈ ఆరు అంశాల ద్వారా 2,47 నాటికి తెలుగు ప్రజానీకం విశ్వక్యాతి సాధిస్తుందనే నమ్మకం తనకున్నని నమ్ముతున్నాను. అందరూ గుర్తుపెట్టుకోండి రాబోయే కాలంలో తెలుగుజాతి ప్రపంచంలోనే నెంబర్ వన్ గా ఉంటుందని ముఖ్యమంత్రి నొక్కి వక్కాణించారు. ఇది సిబిఎన్ కోర్ట్ అని పేర్కొన్నారు రాబోయే 47 సంవత్సరాలకు ఒక రోడ్ మ్యాప్ ను రూపకల్పన చేశామన్నారు. ఎప్పటికప్పుడు నూతన నాయకత్వాన్ని కూడా తీసుకొస్తున్నామని ఆయన తెలిపారు మళ్లీ పుట్టుక అంటూ ఉంటే తెలుగు వాడిగానే పుట్టాలని కోరుకుంటున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు కార్యకర్త అధినేతని వారే తనకు హైకమాండని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. లోకేష్ బాబుకు ఉండే నాలెడ్జ్ ఆధారంగా ఆరు శాసనాలను ప్రవేశపెట్టినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఎప్పటికప్పుడు ప్రజాభిప్రాయాన్ని తీసుకుంటున్నామని సీఎం తెలిపారు 43 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడుతోందంటే అది కార్యకర్తల త్యాగమని ఆయన పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.

ఎప్పుడు ఎన్నికలు పెట్టినా తెలుగుదేశం పార్టీ గెలవాలన్నారు ప్రజలకు అండగా ఉండాలని వారి కోసం పనిచేయాలని కార్యకర్తలకు ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. అప్పుడే పార్టీకి ఆదరణ ఉంటుందని ఆయన పేర్కొన్నారు .మాజీ మంత్రి వైయస్ వివేకానంద రెడ్డిని హత్య చేసి గుండెపోటుని చెప్పారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రెండవ రోజు నారాసుల రక్త చరిత్ర అని వాళ్ళ పేపర్లో రాశారని ముఖ్యమంత్రి మండిపడ్డారు ఇటువంటి నరరూప రాక్షసులతో రాజకీయం చేస్తున్నామని ముఖ్యమంత్రి మండిపడ్డారు. పల్నాడు ప్రాంతంలో హత్యలు చేస్తున్నారని కొంతమంది టిడిపిలో ఉండి కోవర్ట్ లుగా మారి వాళ్ళ టార్గెట్లను హత్య చేస్తున్నారని ముఖ్యమంత్రి మండిపడ్డారు. అటువంటి కోవట్ల ద్వారా వారి అజెండాను అమలు చేయాలంటే కుదరదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు .వలస పక్షులు ఎన్నో వచ్చి వెళుతూ ఉంటాయని కానీ కార్యకర్తలు శాశ్వతంగా ఉంటారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సామాజిక న్యాయం గురించి చాలామంది మాట్లాడారని కానీ సామాజిక న్యాయాన్ని తెలుగుదేశం పార్టీ అమలు చేసి చూపించిందన్నారు .ఆడబిడ్డలపైనే సోషల్ మీడియాలో పోస్టులు పెడితే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని ఆయన హెచ్చరించారు. డ్వాక్రా మహిళలు లక్ష మంది పారిశ్రామికవేత్తలుగా ఈ ఏడాదే చేస్తున్నామన్నారు. తల్లికి వందనం ఈ నెలలో కానీ లేదా వచ్చే నెలలో ఇస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. అక్కచెల్లెమ్మలు ఎదురుచూస్తున్న కాలం రానే వచ్చిందని ఆగస్టు 15వ తేదీ నుంచి నా అక్క చెల్లెమ్మలందరికీ ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. నీటిపారుదల ప్రాజెక్టులను కూడా అనుకున్న సమయానికి పూర్తి చేసి వాటిని ఉపయోగంలోకి తెస్తామని చంద్రబాబు పేర్కొన్నారు

యువ శక్తిని నిర్వీర్యం చేశారని ప్రతిపక్షం పై మండిపడ్డారు .గత ప్రభుత్వం తనను జైలులో పెడితే 83 దేశాలలో యువతి యువకులు నిరసనలు వ్యక్తం చేసిందని అందుకని తనకు యువత అంటే ఎనలేని ప్రేమ ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఆరు సూత్రాలు గేమ్ చేంజర్ గా ఉపయోగపడతాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు .తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని ఈ ఆరు శాసనాలను చివరి వరకు తీసుకెళ్లాల్సిన బాధ్యత తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎంతైనా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజ్ఞప్తి చేశారు. అంతకుముందు యువనేత నారా లోకేష్ నాయుడుతో పాటు ఇతర మంత్రులు అధికార ప్రతినిధులు తెలుగుదేశం పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమం తదితర అంశాలపై పార్టీ చేస్తున్న కార్యక్రమాలపై విపులంగా విశదీకరించారు

## మండల అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు
## కృషి చేయాలి...ఎంపీపీ రామాంజినమ్మ

- ఎంపీపీను ఘనంగా సన్మానించిన పంచాయతీ కార్యదర్శులు.
- మండల స్థాయిలో మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమం.
- ప్రశాంతంగా ముగిసిన మండల సర్వసభ్య సమావేశం.




**తుగ్గలి:** మండల అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తుగ్గలి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు రామాంజనమ్మ తెలియజేశారు.బుధవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలిలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు అధికారుల,ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు రామాంజినమ్మ అధ్యక్షతన మొదటిసారి మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల మండల స్థాయి అధికారులు తమ నివేదికలను సభాముఖంగా వివరించారు. అదేవిధంగా గత మూడు నెలల్లో నిర్వహించనున్న ప్రభుత్వ కార్యకలాపాలు గురించి వారు వివరించారు.మొదటగా మండల సర్వసభ్య సమావేశంలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమాన్ని అధికారులు ప్రారంభించారు.అనంతరం మండల అధ్యక్షురాలు రామాంజినమ్మ కు మరియు మండల అధ్యక్షుల గౌరవ సలహాదారులు హనుమంతులకు మండల పంచాయతీ కార్యదర్శులు శాలువాను కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.అనంతరం మండల అధ్యక్షురాలు రామాంజనమ్మ మాట్లాడుతూ మండల అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె తెలియజేశారు.అధికారులందరూ పార్టీలకతీతంగా ప్రజలకు సేవలందించాలని ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పులికొండ నాయక్,వైస్ ఎంపీపీలు మల్లికార్జున రెడ్డి,ఎర్ర నాగప్ప,ఎంపీడీవో విశ్వమోహన్,ఈఓఆర్డి శ్రీహరి,ఆర్ఐ వెంకటరాముడు,జూనియర్ అసిస్టెంట్ రాంబ్రహ్మం,సిడిపిఓ లలిత,ఏపీఓ హేమ సుందర్, ఏపీఎం రాధాకృష్ణ,ఏవో పవన్ కుమార్,పశువైద్యాధికారిని ప్రణీత, ఆయుర్వేద డాక్టర్ అమర్నాథ్,ఎంఈఓ రమా వెంకటేశ్వర్లు,పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు,సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 2న సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో
# రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు




**తుగ్గలి** సూపర్ సిక్స్ పథకాల అమలు కొరకు జూన్ 2న సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ధర్మాలను నిర్వహిస్తున్నట్లు సిపిఎం పార్టీ నాయకులు తెలియజేశారు.మండల కేంద్రమైన తుగ్గలిలో అర్హులైన ప్రజలందరికీ గ్రామాలలో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెట్లు స్థలం పేద ప్రజలకు ఇవ్వాలని, ఇంటి నిర్మాణాలకు ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం ఇవ్వాలని,సూపర్ సిక్స్ పథకాలు అమలుచేయాలని జరిగే ధర్నా పోస్టర్లను వారు విడుదల చేశారు. జూన్ రెండున రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన ధర్నాకు పెద్ద సంఖ్యలో ప్రజలందరూ పాల్గొనాలని, సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరిగే ధర్నా జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం నబి రసూల్,సిపిఐ కార్యదర్శి సుల్తాన్,కడమకుంట్ల గ్రామ సర్పంచ్ మస్తాన్ బి,కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి వి.నాగరాజు, మండల కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, సిపిఐ మాబు పీరా తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులను
# చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం




**నర్సంపేట** నర్సంపేట నియోజకవర్గం చెన్నరావుపేట మహిళా సమాఖ్య సమావేశం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో నిర్వహించగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహిళలకు రూ.12 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును మహిళా సంఘాల బాధ్యులకు అందించారు.అనంతరం నెక్కొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన మండల మహిళా సమాఖ్య మహాజన సభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతగా భావించి అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.మహిళ సమాఖ్యలకు 90 శాతం సబ్సిడీతో బస్సులను అందించి వాటిని ఆర్టీసీ లో పెట్టించి తద్వారా మహిళ సంఘాలు మరింత బలోపేతం చేస్తున్నామన్నారు.గత కాంగ్రెస్ ప్రభుత్వంతో పావలా వడ్డీతో రుణాలు అందించడం ప్రారంభించి మహిళల ఆర్థికాభివృద్ధికి నాంది పలికిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. త్వరలో మహిళా సంఘాలచే పెట్రోల్ బంక్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.మహిళలు తీసుకున్న రుణాలతో స్వయం ఉపాధికి ఉపయోగించుకొని ఆర్థికంగా మరింత ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమం లో
## ఘనంగా అధ్యాత్మిక ధార్మిక, కార్యక్రమాలు

- నృత్యాభినయంతో కళా ప్రియులను కట్టి పాడేసిన సి హెచ్ శివాని శిష్య బృందం



**బాసర** వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో బాసర క్షేత్రంలో శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయ సమీపములో శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమము( కోటి పార్థివలింగ స్తూప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిరము ) మాసో త్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమములు, అధ్యాత్మిక ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు వైభవం గా జరిగినవి. ముందుగా దీపారాధన,కలశస్థాపన, పుణ్యాహవచనము ,లక్ష్మి గణపతి, వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య, కోటి పార్థివ లింగ సహిత ద్వాదశ జ్యోతిర్లింగములకు మహా రుద్రాభిషేకము , కుంకుమార్చన ,గణపతి, నవగ్రహ ,రుద్ర ,సరస్వతి హోమములు, భూదాన సంకల్ప పూజ, మరియు అన్నదానము ఘనంగా జరిగింది..సాంస్కృతిక కార్యక్రమములో భాగంగా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు గణించిన మెదక్ వాస్తవ్యులు నటరాజ కళా తోరణం వ్యవస్థాపక అధ్యక్షులు నాట్యాచార్యులు సి హెచ్ శివాని కి ఉత్తమ సాంస్కృ తిక నాట్య సేవా పురస్కారము శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి వ్యవస్థాపక అధ్యక్షులు శివ శ్రీనిర్మల సంధ్య అంబికానాథ శర్మ దంపతులు అందజేసినారు. నాట్య గురువుల యొక్క శిష్యులు చక్కని నృత్యాభినయంతో కళా ప్రియులను కట్టి పాడేశారు.పదాలకు అనుగుణంగా అడుగులు వేస్తూ భావాలకు అద్దం పట్టేలా అభినయిస్తూ ప్రదర్శించిన నృత్యాంశములు అందరిని ఆకట్టుకున్నాయి.ఉత్తమ సాంస్కృతిక నాట్య సేవ పురస్కార గ్రహీత సి హెచ్ శివాని సభలో మాట్లాడుతూ బాసర సరస్వతి క్షేత్రము లో ఈ పురస్కారం అందుకోవడము ఆనందము గా మరియు గర్వము గా ఉన్నదని మరియు బాసర సరస్వతి దేవాలయం సన్నిధి లో వ్యయ ప్రయాసలకు ఓర్చి ప్రతి నెల మాసోత్సవము సందర్భముగా ప్రత్యేక పూజ కార్యక్రమములు, సంగీత, సాహిత్య,నృత్య, ధార్మిక , ఆధ్యా త్మిక కార్యక్రమాలు నిర్వహించడం చాలా గొప్ప విషయమని అన్నారు.ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాథ శర్మ సభలో మాట్లాడుతూ బాసర సరస్వతి క్షేత్రము లో శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమ మాసోత్సవం ప్రతి నెలలో మూడవ ఆదివారము అనగా జూన్ 15 న భరత నాట్య, కూచిపుడి నాట్య ప్రదర్శనలు నిర్వహించనున్నామని ఆసక్తి గల నాట్య గురువులు 9948332032 ఈ నెల 29 లోపు సంప్రదించి మీ సంస్థ పేర్లు నమోదు చేసుకోవాలని మరియు భీంగల్ వాస్తవ్యులు జవ్వాజి రాజేశ్వర్, భూమయ్య, సత్యనారాయణ, పల్లికొండ వెంకటేశ్వర్లు, రాజేశ్వర్ ,నీల రాజేశ్వర్, ఉమాకాంత్ , మనీష్ తదితరులు అన్నదాన కార్యక్రమానికి సహకరించారాని అంబికానాథ శర్మ తెలిపారు

# ఎన్టీఆర్‌కు ఘన నివాళులు

**ఒంగోలు** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని, దేశ, ప్రపంచ స్థాయిలో మొదటి స్థానంలో నిలపడమే స్వర్గీయ నందమూరి తారక రామారావు కి మనం ఇచ్చే ఘనమైన నివాళి అని ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు.మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని ఒంగోలు అద్దంకి బస్టాండ్ సెంటర్లో గల నందమూరి తారక రామారావు విగ్రహానికి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా పూల మాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వీరి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించారన్నారు. వీరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసిన సేవలను, సినీ రంగ అభివృద్ధికి చేసిన కృషిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ఆంధ్రరాష్ట్ర అభివృద్ధి లో భాగస్వాములు కావాలన్నారు.

## ఆపరేషన్ సిందూర్ తో మన దేశ
## సత్తా ఏంటో పాకిస్థాన్‌కి చూపించాం

- పెద్దపల్లి జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి




**మంథని ( ప్రశ్న న్యూస్)** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణం లో తిరంగా యాత్రలో బీజేపీ పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ... భారత దేశ సైనికుల విరోచిత పోరాటంతో పాకిస్తాన్ ఉగ్రముకల భరతం పట్టి ప్రపంచ యవనికపై భారత జాతి కీర్తి ప్రతిష్టలను సగర్వంగా చాటిన వీర సైనికుల విజయోత్సవాన్ని పురస్కరించుకొని మంథని నియోజకవర్గ కేంద్రంలో తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగిందని,ఈ ర్యాలీలో రాజకీయ పార్టీలకు మతాలకు అతీతంగా జాతీయ వాదులు ఆపరేషన్ సిందూర్ మద్దతు దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం ఆనందంగా ఉందని అన్నారు, పహల్గం ఉగ్ర దాడికి దీటైన జవాబు అని, శత్రువు దేశాల కి భారత్ దేశ సత్తా ఏంటో అర్థం అయిన్ది, సింధు జలాలు పాకిస్థాన్ కి చుక్క నీరు లేకుండా చేసి, ఉగ్రవాదులు దాడి కి పతీకారంగా చేయడమే కాకుండా, పాకిస్థాన్ లోని ఉగ్రవాదుల స్థావరాలను నెల మట్టం చేసి వందల కి ఉగ్రవాదులను మట్టు పెట్టింది, భారత్ వైపు కన్ను ఎత్తి చూడాలంటే భయం పుట్టేలా నరేంద్ర మోడీ చేసారని అన్నారు..బీజేపీ సీనియర్ నాయకులు చల్లా నారాయణ రెడ్డి,కొండపాక సత్య ప్రకాష్, బోగోజు శ్రీనివాస్,మల్కా మోహన్ రావు,పోతారవేణి క్రాంతికుమార్, సబ్బానీ సంతోష్, విరావేన రాజేందర్, కొయ్యడ సతీష్, మారం శ్రీనివాస్ రెడ్డి,మేడిపల్లి పూర్ణ చందర్, పాగే రంజిత్,రాంశెట్టి మనోజ్, కొంద్రు లక్ష్మణ్,ప్రభాకర్,కొత్త శ్రీనివాస్,తొట్ల రాజు,రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ప్రాంగణంలో ఓవర్ హెడ్ వాటర్
# స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటు చేయొద్దు

- చీదు వీరభద్రారెడ్డి ఇన్చార్జి తహసీల్దార్ కు వినతి పత్రం అందజేత
- పాఠశాల ప్రాంగణంలోని స్థలం అదనపు తరగతి గదులు,
- ల్యాబ్ నిర్మాణాలకు ఉపయోగపడుతుంది
- సెంట్రల్ లైబ్రరీ వెనుక ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి
- తహసీల్దార్ కు ఇచ్చిన వినతిపత్రంలో కోరిన చీదు వీరభద్ర రెడ్డి




మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఓవర్ హెడ్ వాటర్ స్టోరేజ్ ట్యాంక్ ను ఏర్పాటు చేయొద్దని బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు, నాయకుడు చీదు వీరభద్ర రెడ్డి బుధవారం మేడ్చల్ ఇన్చార్జి తహసీల్దార్ కు ఆయన కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. 1956 నుంచి గత 69 సంవత్సరాలుగా చారిత్రాత్మకంగా ఈ స్కూల్ కొనసాగుతుందని అలాంటి పాఠశాల ప్రాంగణంలో కేంద్ర ప్రభుత్వం నుంచి మంజూరైన అమృత్ 2.0 పథకంలో భాగంగా ఓవర్ హెడ్ వాటర్ స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని నిర్ణయించడం వల్ల ప్రస్తుతం పాఠశాలలో చదువుకుంటున్న 480 మంది విద్యార్థులు వివిధ ఆటలు ఆడుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. పాఠశాల ప్రాంగణంలో వాటర్ స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో స్కూల్ కు సంబంధించిన భవనాలు నిర్మించుకోవడానికి స్థలం ఉండదని తెలిపారు. ప్రస్తుతం పాఠశాలకు కిచెన్ షెడ్డు లేదని, భవిష్యత్తులో అదనపు తరగతి గదులు, ల్యాబ్ నిర్మాణాలకు స్థలం అవసరమని తెలిపారు. ఈ వాటర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం సెంట్రల్ లైబ్రరీ వెనుక గల ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కి ఇచ్చిన వినతిపత్రంలో కోరారు.

## నూతన నేరన్యాయ చట్టాల మీద
# అవగాహన కలిగి ఉండాలి

- పోలీస్ కమిషనర్ వెల్లడి




నిజామాబాద్ (ప్రశ్న న్యూస్) శ్రీ రామ గార్డెన్స్ లో నూతన నేర న్యాయ చట్టాల మీద మీడియా ప్రతినిధులకు అవగాహన కార్యక్రమం నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, ఐ.పి.యస్., ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జులై 1, 2024 నుండి కొత్తగా ప్రవేశపెట్టిన చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, పాత చట్టాలాను సవరించి మూడు కొత్త చట్టాలను రూపొందిచారని, కొత్త చట్టాల ద్వారా వెంటనే ప్రజలకు న్యాయం జరుగుతుందని ఇప్పటి వరకు అమలులో ఉన్న పాత చట్టాలు ఐ.పి.సి,సి.ఆర్.పి.సి చట్టాలు రద్దయ్యాయని వీటి స్థానంలో భారతీయ న్యాయ



సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత భారతీయ సాక్ష్యా అధినియం చట్టాలు అమలులోకి వచ్చాయని ఈ కొత్త చట్టాలపై అవగాహన కల్పించేందుకు నిజామాబాద్ జర్నలిస్టులతో అవగాహన కల్పించి చట్టాల గురించి ప్రజలకు తెలియ జేయాలనివివరించారు. ప్రస్తుతం ఉన్న యుగంలో నూతన చట్టాలపై జాగ్రత్త పడాల్సిన అవసరం ఉంది, జనరల్ వ్రాసే వార్తలకు, క్రైమ్ వార్తలకు చాలా తేడాగా ఉంటుంది. అయితే క్రైమ్ వార్తల విషయంలో తప్పనిసరిగా పలు సూచనలు జాగ్రత్తలు పాటించాలి. మైనర్లకు సంబంధించిన కేసులలో వారి పేర్లు కుటుంబ సభ్యుల వివరాలు ఎలాంటివైనా రాయకూడదని సూచించారు.తప్పనిసరిగా సంబంధిత అధికారి వివరణ తీసుకొని వార్తను ప్రచూరించాలి. తెలిసి చేసిన తెలియక చేసిన తప్పు కు శిక్ష తప్పనిసరిగా అమలవుతుందన్నారు. సోషల్ మీడియాలో ఏవైనా ఫోటోలు గాని వీడియోలు గాని పోస్టుచేసే ముందు ఎవరిదైతే వీడియో, ఫోటోలు తీసుకుంటున్నాము వారి అనుమతి తప్పని సరిగా ఉండాలన్నారు. ప్రస్తుతం ఎ.ఐ యుగంలో ఉన్నందున ఉన్నది లేనట్టుగా మన ముందు చూపించవచ్చు, కానీ అది కరెక్టా కాదా అనేది ఒకసారి క్రాస్ చెక్ చేసుకున్న తరువాతే ప్రచూరిస్తే బాగుంటుంది అన్నారు. ప్రస్తుతం ఉన్న సమాజంలో టెక్నాలజీని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలి కానీ దానిని దుర్వినియోగం చేయకూడదు. ఎవ్వరయిన దుర్వినియోగం చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడమే కాకుండా జైలులో జీవితం గడపాల్సి ఉంటుంది అని తెలిపారు. ఈ అవగాహణ కార్యక్రమం పూర్తిగా పవర్పాయింటు ప్రజంటేషన్ ద్వారా వివరించడం జరిగింది. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులకు గల సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు డి.సి.పి (అడ్మిన్)బస్వారెడ్డి నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, ట్రాఫిక్ ఎ.సి.పిలు, ఎల్.రాజా వెంకట్ రెడ్డి, జె. వెంకటేశ్వర్ రెడ్డి. ,పి. శ్రీనివాస్ ,మస్తాన్ అలీ, రూరల్ ఎస్.ఐ ఎమ్.డి ఆరీఫ్ఉద్దీన్ ,నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, ధర్పల్లి ,సిరికొండ ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎఫ్ఎంసి,ల్యాండ్ ఇష్యూ లో
# ఆర్ఐలు అరెస్టు-ఏసిబి

- ఫ్యామిలీ మెంబర్ ధృవీకరణ పత్రం కావాలంటే లక్ష పదివేలు లంచం అడిగిన ముషిరాబాద్ ఆర్ఐ.
- ఇబ్రహీంపట్నం మండల కార్యాలయంలో భూవివాదం సరి చేయాలంటే “12”లక్షలు డిమాండ్ చేసిన ఆర్ఐ.
- అమాయకుల సొమ్ము కాదజేస్తున్న కాట్రాజులు.
- రెవిన్యూలో ప్రతి దానికీ ఓ రేట్,ఎంఆర్వో కార్యాలయంలో ఆర్ఐలే హల్ చల్.
- అక్రమ సొమ్ముతో అందలం ఎక్కుతున్న రెవెన్యూ అధికారులు.
- ఏసిబి తనిఖీల్లో అడ్డంగా బుక్కయ్యే వారిని విధుల్లో నుంచి తొలగించాలని నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు.
- ఉపాధి లేక ఊర్లో వ్యవసాయం చేసుకుంటున్న యువత.



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో అవినీతి చాంతాడంత పాపం మోస్తుంది.ఉన్న అరవై నాలుగు శాఖల్లో అతి కీలకమైనది రెవెన్యూ. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత భూముల విలువలు ఆకాశాన్ని తాకుతున్నాయి.ఈ నేపథ్యంలో భూ వివాదాలు కుటుంబంలో ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి.కొన్ని సందర్భాల్లో అడ్డు వస్తున్న సొంత వాళ్లనైన అంతం చేస్తున్న సంఘటనలు చూస్తున్నాం.మరి కొన్ని అయితే సమాజం సిగ్గు పడేలా పరిస్థితిలు చోటు చేసుకుంటున్నాయి.అవి ఏమిటంటే జన్మించిన కన్న తల్లిని కూడా చూడని కసాయి పిల్లలు,చిరాస్థుల కోసం కన్నపేగును కూడా కాటికి పంపుతున్నారు.ఇవిలా ఉంటే మరికొన్ని సిత్రాలు విచిత్రంగా ఉంటున్నాయి.రెవిన్యూ విభాగంలో ధన దాహంతో అధికారులు పనికో రేటు పెడుతూ ప్రజల్ని పీడిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం అవతరించిన తర్వాత అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడుల్లో ఎక్కువ మంది”అనకొండలు”చాంతాడంత సొమ్ముతో అడ్డంగా దొరికిపోయిన సంఘటనలు కొక్కోల్లలు. ఇప్పటికి ఏదో ఒక చోట రెవెన్యూ అధికారులు ఏసిబి తనిఖీల్లో బుక్కయ్యారు .తాజాగా హైదరాబాద్ జిల్లా సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో ఉన్న ముషిరాబాద్ మండలంలో ఓ ఆర్ఐ ఆశకిహద్దు లేకుండా పోయింది.లోయర్ ట్యాంక్ బండ్ లోని ముషీరాబాద్ తాసిల్దార్ కార్యాలయంలో (ఎఫ్ఎంసి) ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం 25 వేల రూపాయల లంచం తీసుకుంటున్న స్పెషల్ ఆర్ఐ మహేష్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు.అసలు విషయానికి వస్తేకార్యాలయంలో కొనసాగుతున్న విచారణలో బయట పడ్డ వాస్తవాలు.క్యాంటీన్లో నెల జీతానికి పనిచేసే జి.రామకృష్ణ ఫ్యామిలీ సర్టిఫికెట్స్ కోసం అప్లై చేసి ముషీరాబాద్ తాసిల్దార్ కార్యాలయంలో స్పెషల్ ఆర్ఐ మహేష్ ను కలిశారు.దీనితో సదరు ఆర్ఐ నీకు ధృవీకరణ పత్రం ఇస్తే నాకేం లాభం సొదరా అంటూ సెలివిచ్చాడు.ఓ పని



చెయ్యి అంటూ సలహా ఇస్తూ, కింది నుంచి పై దాకా చూసుకోవాల్సిన బాధ్యత నాదే కాబట్టి 1,10,000 వేలు ఇస్తేనే సర్టిఫికెట్ వస్తుందని చెప్పడంతో సదురు కంప్లైంట్ దారుడు ఏమి చేయలేక ఒప్పుకొని మాట్లాడుకున్న నగదులో 25000 నిన్న ఉదయం బుధవారం ముషీరాబాద్ తాసిల్దార్ కార్యాలయంలో లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్గా అదుపులోకి తీసుకున్నారు. ఏక కాలంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు కొంపల్లిలోని ఆర్ఐ నివాసంలో కూడా దాడులు నిర్వహించారు.హైదరాబాద్: ముషీరాబాద్ ఎమ్మార్వో కార్యాలయంలో ఏసీబీ సోదాలు రెండు గంటల పాటు నిర్వహించిన అధికారులు.ఫ్యామిలీ సర్టిఫికెట్ కోసం లంచం డిమాండ్ చేసిన ఆర్ఐ మహేశ్ అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

**మరో అవనీతి త్రిమింగలం:** రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల భూ విషయంలో ఇబ్రహీంపట్నం ఆర్ఐ కృష్ణ భారీగా నగదు డిమాండ్ చేశాడంటూ అధికారులను సంప్రదించిన ఇమిడి బాలకృష్ణ.12 లక్షల రూపాయలు ఇస్తే తన భూమికి సంబంధించిన పని చేస్తానని రెవెన్యూ ఇన్స్పెక్టర్ తెలిపారు.ఇద్దరి మధ్యలో 9 లక్షలకు కుదిరిన ఒప్పందం.గతంలో తన తండ్రి, సర్వే నెంబర్లో 355 లో 17 గుంటల భూమిని కొనుగోలు చేశాడని 10 గుంటలు రికార్డుకు రాగా ఏడు గుంటలు రికార్డుకు ఎక్కకపోవడంతో అధికారులను సంప్రదించిన ఇమిడి బాలకృష్ణ. రెవిన్యూ అధికారి కృష్ణ మాట్లాడుతూ నేను ఒక్కని మాత్రమే కాదు ఈ పాపంలో పాలు పంచుకునే వాళ్ళు ఆర్డీవో, ఎంఆర్వో, డిప్యూటీ ఎమ్మార్వో లకు మిగితా అధికారులకు ఇవ్వాలని డిమాండ్ చేశాడు.చేసేది ఏమి లేక బాధితుడు ఇమ్మిడి బాలకృష్ణ ఏడు గుంటల స్థలాన్ని నష్టం పోతున్నాను అన్న బాధా ఎక్కువైంది.వారంలో ఐదు రోజులు ఎంఆర్వో కార్యాలయం చుట్టూ ప్రదక్షనలు చేసిన కనికరించలేదు ఆర్ఐ.అలాగే గత మూడు నెలలుగా తనను చాలా ఇబ్బందులకు గురి చేశారని రెవెన్యూ అధికారులపై ఆరోపణలు చేసిన బాధితుడు ఇమ్మిడి బాలకృష్ణ.గత మాసంలో ఏప్రిల్ లో ఏసీబీ అధికారులను సంప్రదించి వాస్తవాలు వారి దృష్టికి తీసుకెళ్లిన బాధితుడు బాలకృష్ణ.ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంతరెడ్డి,ఎమ్మార్వో సునీత రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ గౌడ్, అర్ఐలను గత మూడు గంటలగా విచారిస్తున్న అవినీతి నిరోధక శాఖ అధికారులు.పదిహేడు గుంటల స్థలాన్ని రికార్డులో ఎక్కించడానికి ఇంత పెద్ద మొత్తంలో అధికారులు చెతులు చాటుతున్నారంటే వీరి అక్రమ సొమ్ము ఏ స్థాయిలో సంపాదిస్తున్నారో ఈ

సంఘటన ద్వారా అర్థమవుతుంది. ఇప్పటికైనా పాలకులు, ఉన్నత అధికారులు అమాయక ప్రజలను ఇబ్బందులకు గురి చేసే ఏ స్థాయి అధికారి అయినా విధుల్లో నుంచి తొలగించాలని తెలంగాణ సమాజం డిమాండ్ చేస్తుంది.

## డా, తిరునగరి వెంకటేశ్వర స్వామి కి
# ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ ఏ ఐ గ్రాడ్యు యేషన్ పట్టా ప్రదానం

### ఏ ఐ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ - ఎలక్ట్రో మాగ్నేటిక్ రేడియేషన్ కి చెక్






**హైదరాబాద్( ప్రశ్న న్యూస్ )** తెలంగాణ టి హబ్ లో డా? తిరునగరి వెంకటేశ్వర స్వామికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గ్రాడ్యుయేషన్ పట్టా ప్రదానం జరిగింది. ఈ సందర్భంగా ఏ ఐ గ్లోబల్ సమ్మిట్ ద్వారా సంజీవని యాంటీ రేడియేషన్ పిరమిడ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఐ టి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, టి కన్సల్ట్ చైర్మన్ సందీప్ మక్తల, డిజిప్రెన్యూర్ ఏ ఐ తెలుగు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ బూట్ క్యాంపు ద్వారా భవిష్యత్ లో ఏ ఐ స్కిల్స్ క్రియేట్ అండ్ లీడ్ నిర్వహించిన నిఖీల్ గుండా కి గ్రీన్ ట్రీస్ ఎనర్జీ డాట్ కామ్ ద్వారా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా తిరునగరి స్వామి మాట్లాడుతూ ఐ టి రంగం నేడు రేడియేషన్ పొల్యూషన్ తో గడగడ లాడిస్తుందని, ప్రతి ఇంటిలో రేడియేషన్ అధిక శాతం ఉండడంతో అనేక జబ్బులకు గురవుతున్నారని ప్రొద్దున మనం లేచినప్పటి నుండి రేడియేషన్ జోన్ లో నే బతుకుతున్నామని డాక్టర్ తిరునగరి స్వామి అన్నారు. మనం గతంలో ఎన్నడూ చూడని ఫర్టిలిటి సెంటర్లు పుట్ట గొడుగుల్లా విస్తరిస్తున్నాయని, నిద్రలేమి, సంతాన లోపం తో నేటి యువత స్ట్రెస్ కి గురౌతున్నారు. మనం ఇంతకాలం లాప్ టాప్, మొబైల్ ఫోన్లలో మాత్రమే రేడియేషన్ ఉంటుంది అనుకున్నాం అంతకు మించిన రేడియేషన్ ప్రతి ఇంటిలోను ఉన్నమాట నిజం.

హెయిర్ ఫాల్, స్లీప్ లెస్ నెస్, మైగ్రెన్ తలనొప్పి, నరాలు బలహీనత, కిడ్నీ మరియు హార్ట్ ప్రాబ్లెమ్, హియరింగ్ ప్రాబ్లమ్స్, వీర్య కణాల బలహీనత, మెమరీ లాస్, బ్రెయిన్ కాన్సర్, డి యన్ ఏ డామేజ్ కావడానికి కూడ రేడియేషన్ కారణమని డబ్ల్యూ హెచ్ ఓ నివేదిక లో వెల్లడించారు. ఐ టి, ఏ ఐ రంగాలతో బాటు ప్రతి ఇంటిలోను ఈ రేడియేషన్ భూతానికి చెక్ పెట్టేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. ప్రస్తుతం జి టెల్ – గ్రీన్ ట్రీస్ ఎనర్జీ సంస్థ తెలుగు రాష్ట్రాలలో రేడియేషన్ అవేర్ నెస్ డ్రైవ్ చేపట్టింది. ప్రతి ఇంటిలోను, ఆఫీసు ల్లోను, ఎంత రేడియేషన్ ఉన్నదో రేడియేషన్ డిటెక్టర్లతో మన ఇంటికి వచ్చి మన కళ్ళకి చూపిస్తున్నారు.

రేడియేషన్ నుండి వచ్చే వ్యాధుల నుండి అప్రమత్తం గా ఉండండి. బ్యూటీ పార్లర్లలో నిత్యం ఉపయోగించే హెయిర్ డయర్ లో రేడియేషన్, ఖరీదైన ఫెషియల్ మిషన్ లో రేడియేషన్, హెయిర్ థెరపీ లో రేడియేషన్, పెడిక్యూర్ మిషన్ లో రేడియేషన్. స్టీమ్ లో రేడియేషన్. హెయిర్ ఫాల్ కి, కాన్సర్ లకు అసలైన కారణం ఈ ఎం ఎఫ్ రేడియేషన్. జి టెల్ సంస్థ నుండి మా ఇంజనీర్ లు అనిల్, గౌతమ్, స్వాతి, సుహాని ప్రతి రోజు ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 4 గంటల వరకు రేడియేషన్ అవేర్నెస్ డ్రైవ్ ద్వారా హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో సేవలు అందిస్తున్నారు. అతి త్వరలో జి టెల్ సంస్థ మహిళల కోసం రేడియేషన్ లేని బ్యూటీ పార్లర్ లను ప్రారంభిస్తున్నామని తిరునగర స్వామి తెలిపారు.



# మహానాడులో బొజ్జల సుధీర్ రెడ్డి



శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్ ) ఈ రోజు మహానాడు కార్యక్రమంలో నూతనంగా మరోసారి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులుగా ఎన్నికైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి శుభాకాంక్షలు తెలిపిన శ్రీ కాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి.

# బ్రెస్ట్ క్యాన్సర్ తో బాధపడుతున్న మహిళకు ఎమ్మెల్యే మల్లారెడ్డి ఆర్థిక సహాయం

### రూ. 1.50 లక్షల ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని 16వ వార్డు రాఘవేంద్ర నగర్ కాలనీకి చెందిన విజయేంద్రుల నాగ లత బ్రెస్ట్ క్యాన్సర్ తో బాధపడుతుండగా ఆమెకు మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీమంత్రి చామకూర మల్లారెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. అ వార్డు మాజీ కౌన్సిలర్ ఉమా నాగరాజు ఈ విషయాన్ని ఎమ్మెల్యే మల్లారెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో రూ. 1.50 లక్షల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే మల్లారెడ్డి అందజేశారు. పేదరికంలో ఉన్న నాగ లత వైద్యానికి అయ్యే ఖర్చుల నిమిత్తం ఈ ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగిందని గుండ్ల పోచంపల్లి మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ సీనియర్ నేత మద్దుల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ యాదవ్, జగన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టిజేఎఫ్ రజతోత్సవం జయప్రదం చేయాలి:మారుతి



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 31న జలవిహార్ లో జరగబోయే రజతోత్సవ సభను విజయవంతం చేయాలని టిజేఎఫ్ ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ తెలిపారు. తిరుమలగిరిలోని జయలక్ష్మి గార్డెన్లో జరిగిన సమావేశంలో రజతోత్సవ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు.రజతోత్సవ సభ సంబరాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు నగరంలో ఉన్న జర్నలిస్టులు ఈ కార్యక్రమానికి తరలిరావాలని పిలుపునిచ్చారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఏర్పడిన ప్రథమ జర్నలిస్టు సంఘముగా తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం చేసిన పోరాటాలు త్యాగాలు, ఉద్యమాల నేపథ్యంలో రజతోత్సవ సభ జరగనున్నట్లు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తెలంగాణ వ్యాప్తంగా ఎన్నో ఉద్యమాలు పోరాటాలు చేశామని ఆయన గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రం సిద్ధించాడానికి టిజేఎఫ్ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి చేసిన కార్యక్రమంలో జైలు పాలు అయినా వెనుకాడకుండా, రాష్ట్రంలో "144"సెక్షన్ విధిస్తే "నారాయణగూడ చౌరస్తాలో ర్యాలీగా ముందుకు సాగుతూ మన ఐక్యతను చాటిన విషయాన్ని గుర్తు చేశారు.అలాగే మిలినియం మార్చ్ లోపాత్రికేయులు పాత్ర మరువలేనిది, ఇలా ఒకటి కాదు రెండు కాదు ఎన్నిన్నో పోరాటాలు చేసిన ఘనత తెలంగాణ జర్నలిస్టులది.ఇరవై ఐదు ఏళ్ళు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో మన ఉనికిని చాటుకోవాల్సిన బాధ్యత మనపై ఎంతైనా ఉందన్నారు టిజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మారుతి సాగర్ పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన అనంతరం యూనియన్ తరపున జర్నలిస్టుల అభ్యున్నతికి సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర నాయకులు కార్యనిర్వహణ కార్యదర్శి నవీన్, కోశాధికారి యోగానంద్, కార్యదర్శి రమణ, ఐజేయూ కార్యవర్గ సభ్యుడు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కంటోన్మెంట్ సీనియర్ జర్నలిస్టులు మూర్తి రవి కుమార్, విక్రమ్, శ్రీకాంత్ ముదిరాజ్, అశోక్, రాములు, రమణ, మురళీ, సతీష్, రాజయ్య, వంశీ, శ్రీకాంత్, సుధీర్, భాస్కర్, రమేష్, సుధీర్, ప్రవీణ్, వాసు, వెంకటేష్, వెంకట్, బాబురావు, రవి, మల్లికార్జున్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్ధ సేవకు నిదర్శనం..!

## వేములవాడ ఎమ్మెల్యే పట్ల ప్రజల విశ్వాసం..!!

- ప్రజల గుండెల్లో శీనన్న- సేవలతో సంపాదించిన ఆదరణ
- గత ప్రభుత్వం కంటే మెరుగైన పాలన...! ఆదిపై ఉన్న ప్రజల నమ్మకం..!!



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ నియోజకవర్గం ప్రజలు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సేవలను కొనియాడుతూ, ఆయన గత ప్రభుత్వంలో ఉన్న ఎమ్మెల్యేతో పోల్చుకుంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రజల అవసరాలను అర్థం చేసుకొని, సంక్షేమ కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టే నేతగా ఆయన గుర్తింపు పొందుతున్నారు. "గతంలో మాకు మాట్లాడేందుకు నాయకులే దొరకేవారు కాదు, ఇప్పుడు మాత్రం ఎటువంటి సమస్యైనా వెంటనే స్పందించే నాయకుడు ఉన్నాడు" అంటూ నియోజకవర్గ ప్రజలు పేర్కొన్నారు. ప్రతి కార్యక్రమంలో పాల్గొని, లబ్ధిదారులకు నేరుగా సహాయం చేస్తూ, అభివృద్ధి పనులకు పునాది వేస్తున్న ఆది శ్రీనివాస్ నాయకత్వం అమోఘమని అభిప్రాయపడుతున్నారు. "ఇలాంటి ప్రజానాయకుడే మాకు అవసరం. వేములవాడ నియోజకవర్గం ప్రజల కోసం నిరంతరం శ్రమించే నేత మరొకరు లేరు" అని ప్రజలు గర్వంగా చెబుతూ... ఇది కదా ఒక ఉత్తమ నాయకుని లక్షణం అంటూ కొనియాడుతున్నారు. అదే మరి "ఆది శీనన్న" విశిష్ట లక్షణమంటూ ప్రజలు కితాబివ్వడం కొసమెరుపు..!

# ఔషధ మొక్కలపై అవగాహన సదస్సు కి అనూహ్య స్పందన

### వైద్యుల , వైద్యాచార్యుల పర్యవేక్షణలో ఔషధ మొక్కలపై అవగాహన సదస్సు పరిచయం చికిత్స విధానంపై శిబిరం









హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ మెడిసినల్ ప్లాంట్ బోర్డులో శనివారం రోజు జరిగిన ఔషధ మొక్కలపై అవగాహన సదస్సు కు అనూహ్య స్పందన వచ్చింది, తెలంగాణలో నుంచి అన్ని జిల్లాల నుండి ఇంకా కొందరైతే ఇతర ప్రాంతాల నుంచి కూడా ఈ సదస్సుకు హాజరయ్యారు. ముఖ్యంగా పరంపర వైద్యులకు, అనువంశిక వైద్యులకు ఆయుర్వేదం వైద్యం ప్రాక్టీస్ చేస్తున్న బి యు ఎం ఎస్, బి ఏ ఎం ఎస్, యునాని ఇలాంటి ఆయుష్ వైద్యులందరికీ, వైద్య విద్యార్థులందరికీ కూడా తెలంగాణ ఔషధ మొక్కల బోర్డు, మొక్కల పరిచయం కోసం మొక్కల గుర్తింపు కోసం వెలిసింది కనీసం 700 రకాలకు పైగా ఉన్న ఈ ఔషధ మొక్కల వనంలో అనేక అరుదైన మూలికలు ఉన్నాయి. వైద్యం చేస్తున్నవారు, వైద్య విద్యార్థులు తమకు తెలియని అత్యంత అరుదైన వనమూలికలను ఇక్కడ చూసి గుర్తించి వాటిని కొందరు తీసుకువెళ్లడం కూడా జరిగింది.ఈ సదస్సు ప్రత్యేకించి ఒక హాలులో కాకుండా చెట్ల కింద ప్రకృతి ఒడిలో జరగడం ఇక్కడ సరికొత్తగా ఆకర్షించిన విషయం

ఈ సందర్భంగా ప్రత్యేక ఉపన్యాసకులుగా వచ్చిన ప్రముఖ అనువంశిక ఆయుర్వేద వైద్యులు సింహాచలం లక్ష్మణ స్వామి మాట్లాడుతూ అంతరించిపోతున్న అరుదైన వనమూలికల పరిరక్షణ మన అందరి బాధ్యత అని గుర్తు చేశారు అదేవిధంగా పందలాది మొక్కలు పూర్తిగా కనుమరుగైపోయాయని, వేలాది మొక్కలు అంతరించే దశలో ఉన్నాయని వైద్యులు వైద్య విద్యార్థులు ప్రభుత్వమే కాకుండా ప్రతి పౌరులు బాధ్యత తీసుకొని ఈ వర్షాకాలంలో తప్పకుండా మొక్కలు నాటాలని, అందులో ముఖ్యంగా ఔషధ మొక్కలకు ప్రాధాన్యత నివ్వాలని, ప్రభుత్వం కూడా అందరికీ ఔషధ మొక్కల ను అందిస్తే వాటి ప్రాధాన్యతను వివరిస్తే తప్పకుండా చాలా ఆసక్తితో ప్రతి ఒక్కరు ఔషధ మొక్కలు నాటే అవకాశం ఉందని వివరించారు. ఎర్ర చిత్రమూలము, నీలి చిత్ర మూలము, నల్ల పసుపు, సీత అశోక లాంటి అనేక అరుదైన వనమూలికలు కూడా ఈ మౌలిక వనంలో కనిపించడం ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు పరంపర వైద్యులు మూలిక వైద్యులు తప్పనిసరిగా బాధ్యతగా వారి సమీపంలోని శివారు ప్రాంతాల్లో, గుట్టల్లో అడవుల్లో ఔషధ మొక్కలు నాటాలని, విత్తన బంతులు కూడా వేయాలని, కొన్ని కొమ్మలు విసిరితే మొలకెత్తుతాయని వాటిని కూడా ఆ విధంగా చేయాలని, అంతరించిపోతున్న జీవవైవిద్యాన్ని దృష్టిలో పెట్టుకొని తప్పకుండా ప్రతి ఒక్కరు ఎంతో జాగ్రత్తగా మొక్కల్ని పెంచే కార్యక్రమం వెంటనే చేపట్టాలని లేకుంటే ఆరోగ్యానికి పెను ప్రమాదము పొంచి ఉందని వివరించారు. ప్రాణవాయువు కలుషితమైపోతే ఇంకా అనారోగ్యాలు చాలా పెరిగిపోతాయని రోగ నిరోధక వ్యవస్థ చిన్నాభిన్నం అయిపోతుందని అనేక రకాల పక్షి జాతులు జీవజాతులు అంతరించకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి హరితహారాన్ని పెంచాలని, ప్రభుత్వంతో కూడా కలిసి పనిచేయాలని ఎంతో ఉద్వేగంతో లక్ష్మణ స్వామి వివరించారు, ఇంకా వచ్చిన వ్యక్తులందరు కూడా ఔషధ మొక్కలను చూసి ఎంతో ముచ్చట పడ్డారు. కొందరు ఔషధ మొక్కల్ని తమ వెంట కూడా తీసుకెళ్లారు ఆయుర్వేదిక్ కాలేజీ నుంచి వచ్చిన విద్యార్థులు ఎంతో శ్రద్ధగా మొక్కలను గుర్తించి, ఫోటోలు తీసుకుని, వివరాలు రాసుకొని చాలా సంతోషాన్ని వ్యక్తం చేశారు. వివిధ కాలేజీల నుంచి వచ్చిన అధ్యాపకులు ఆచార్యులు కూడా తమ ఉపన్యాసంలో ఔషధ మొక్కల ప్రాధాన్యతను ప్రాముఖ్యతను అద్భుతంగా వివరించారు. పరంపర వైద్యులు ఔషధ మొక్కలతో ఎలాంటి వైద్యాలు చేస్తున్నాము తమ అనుభవంలో ఎలాంటి చికిత్సలు వస్తున్నాయో చక్కగా వివరించారు, ముఖ్యంగా క్యాన్సర్ గురించి సుదర్శన్ గారు , పుత్ర సంతానం గురించి కోరుట్ల ఆశ్రమ వ్యవస్థాపకులు హరీష్ దైవజ్ఞ గారు వివరించారు , ఇలాంటి కార్యక్రమాలు తరచుగా జరగాలని అవగాహన పెంపొందించాలని చాలామందికి అసలు మొక్కల గురించి తెలియటమే లేదని వాటి గురించి పూర్తిగా తెలిస్తే వాటి ప్రాధాన్యత తెలిస్తే వాటి ఔషధ విలువలు తెలిస్తే ప్రతి ఒక్కరూ నాటుకునే వీలుందని విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. ఇలాంటి వనాలు ఎన్నో హైదరాబాదులో ఉండాలని, ఇప్పటికే ఉన్న వనాల్లో పిచ్చి మొక్కలు కాకుండా ఔషధ మొక్కలే నాటాలని, హైబ్రిడ్ మొక్కలు పనికిరాని మొక్కలు కన్నా పనికొచ్చే ఔషధ మొక్కలు ముఖ్యంగా త్రిపలాలు, పంచపల్లవాలు, రావి మర్రి మేడి జువ్వి నేరేడు వంటి మొక్కలు ప్రతి చోట ఉండాలని, రోడ్లకు ఇరువైపులా కూడా ఔషధ మొక్కల నాటాలని వచ్చిన వక్తలంతా ముక్తకంఠంతో ఎన్నో విలువైన అద్భుతమైన సూచనలు సమాజానికి ప్రభుత్వానికి చేయడం ఇక్కడ శుభసూచకం..! ప్రకృతిని కాపాడే ఒక మహోన్నతమైన ఆదర్శంతో, ప్రేమతో వచ్చిన వారంతా ఎంతో ఉద్వేగంతో ఆనందంతో కార్యక్రమాన్ని ఆసాంతం సాయంత్రం వరకు సుమారు 170 మందితో మూలికావనం కిటకిటలాడింది.?

మధ్యాహ్నం నిర్వాహకులు ఉచిత ఆహారాన్ని కూడా అందించారు, ఎంతో ఓపికతో సహనంతో మొక్కలను చూపించి పరిచయం చేసి వివరించడం వచ్చినవారికి చాలా చాలా బాగా నచ్చింది. మళ్లీ ఇలాంటి కార్యక్రమాలు త్వరలోనే పెట్టమని ప్రతి ఒక్కరూ విజ్ఞప్తులు, విన్నపాలు చేయడం ఇక్కడ గమనించవచ్చు ఇలాంటి శిబిరాలు ప్రతి వనములో లేదా హైదరాబాద్ అన్ని ప్రాంతాల్లో అన్ని ఆశ్రమాలలో ఔషధ క్షేత్రాలలో నిర్వహిస్తే ఉత్తమంగా ఉంటుందని పలువురు అభిప్రాయపడ్డారు. ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ లేని సహజసిద్ధమైన ప్రాకృతికమైన మూలికలతో వైద్యం చేస్తున్న మూలికా వైద్యులను కూడా ప్రభుత్వం తప్పకుండా గుర్తించాలని వారికి తగిన గుర్తింపు ఇస్తే వారు ఇలాంటి ఔషధ మొక్కలను పెంచి జీవవైద్యాన్ని కాపాడి ప్రపంచాన్ని కాలుష్యం నుంచిరక్షించి వారి వంతు బాధ్యతగా నిర్వహిస్తారని, తప్పక మూలిక వైద్యుల్ని గుర్తించి తరుణమా సన్నమైందని విజ్ఞప్తి చేశారు. ఇంకా పాఠశాలల్లో పిల్లలకు ఔషధ మొక్కలపై చిన్నప్పటి నుంచే వివరిస్తూ వాటి ప్రాముఖ్యతను వాటి అవసరాలను బోధించి వారిని ప్రకృతి ప్రేమికులుగా వన సంరక్షకులుగా తీర్చిదిద్దాలని దీనితో వారికి ప్రకృతి మీద ప్రేమతో పాటు మానవత్వ లక్షణాలు పెరుగుతాయని, నేర ప్రవృత్తి తగ్గిపోతుందని, ప్రకృతిని ప్రేమించేవారు మానవ సమాజాన్ని ప్రేమిస్తారని వచ్చిన వక్తలు చెప్పడం గొప్పవిషయం..!ప్రకృతికి మేలు చేసే.. ప్రకృతిని కాపాడే ఇంత గొప్ప కార్యక్రమం నిర్వహించిన ఎండి.రఫియుద్దీన్, సింహాచలం లక్ష్మణస్వామి, రవితేజ గారిని పలువురు ప్రత్యేకంగా అభినందించారు ఇంకా ఈ కార్యక్రమంలో ఈ ముఖ్యులందరూ పాల్గొని తమ అమూల్యమైన అభిప్రాయాన్ని ప్రపంచానికి తెలియజేశారు

త్వరలోనే అన్ని జిల్లాల్లో చాలా ప్రాంతాల్లో ఇలాంటి శిబిరాలు నిర్వహించడానికి నిర్వాహకులకు చాలా స్ఫూర్తి పొందారు త్వరలోనే ఆ వివరాలు ప్రకటిస్తామని చెప్పారు అనేక జిల్లాల్లో పర్యటించే ఇలాంటి శిబిరాలు నిర్వహించాలని సంకల్పం చేయడం గమనార్హం72 ఎకరాల్లో ఆర్గానిక్ సేంద్రీయ వ్యవసాయం చేతున్న ప్రముఖ రైతు రంగప్రసాద్ గారు తమ వ్యవసాయ క్షేత్రంలో కూడా ఇలాంటి శిబిరం నిర్వహించమని అడిగారు అతని ఉపన్యాసం కూడా అందించారు ఆర్గానిక్ పద్ధతిలో ఔషధ మొక్కలను పెంచే ఉద్దేశం ఉన్నట్టు కూడా ఈ సందర్భంగా ఆయన చెప్పారు, జర్నలిస్ట్ ఆర్విరావ్ గారు మాట్లాడారు ఈ సదస్సు మూలిక వనము లో జరిగింది

**తెలంగాణ స్టేట్ ఔషధల మొక్కల బోర్డు, అజీజ్ నగర్, హైదాబాద్,**

**హాజరయిన అతిథులు**

అసిస్టెంట్ డైరెట్టర్ (యునాని) డాక్టర్ వసంత్ రావ్,
చీఫ్ సూపరిండేంట్. మురళి ప్రభుత్వ నిజామియా కాలెజ్ చార్మినార్, హైదరాబాద్ ప్రిన్సిపాల్ %ఎ%. శహఔది సుల్తానా
అసిస్టెంట్ డైరెక్టర్ యునాని డాక్టర్ వసంతరావు,
చీఫ్ సూపర్డెంట్ డాక్టర్ మురళి, ప్రభుత్వ నిజామీయ కాలేజ్ చార్మినార్. హైదరాబాద్
ప్రిన్సిపాల్. డాక్టర్ శహవుదీ సుల్తానా,
హైదరాబాద్ యునాని సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్
ఎస్వి మెడికల్ కాలేజీ ఫ్యాకల్టీ మెంబర్స్, డాక్టర్ నూజహత్ ఫాతిమా, డాక్టర్ రహమత్ ఉన్నీసా, డాక్టర్ అతిక అస్న్, పిజి, స్కాలర్స్ 15, మెంబర్స్, యుజి విద్యార్థులు 20 మెంబర్స్ ,
హెర్బల్ ట్రెడిషనల్ ప్రాక్టీషనర్ ఆర్గనైజేషన్ తెలంగాణ, హైదరాబాద్ నుండి
హాఖీం అయ్యుఖాన్, హాఖీం లతీఫ్, హాఖీం దావూద్ సుతారి ,
నిజామాబాద్, మరియు హైదరాబాద్ రంగారెడ్డి జిల్లా మిగతా జిల్లాల నుండి హాఖీంస్ రావడం జరిగింది,

**ముఖ్య అతిథి ఎంఎ హమ్మీద్, మేనేజర్ మైనార్టీ ఫైనాన్స్**

ఉపన్యాసకులు, ప్రముఖ అనువంశిక ఆయుర్వేద వైద్యులు సింహాచలం లక్ష్మణస్వామి గారు, నారపల్లి హైదరాబాద్, ఇంకా దేశీయ మూలికా వైద్య మహాసంఘ స్థాపకులు ఆయుర్వేద వైద్యులు రవితేజ ఖానాపూర్, జిందం కమలాకర్ సిరిసిల్ల , మరియు కార్యక్రమ సమన్వయ కర్త, నిర్వాహకులు ఎండి రఫీయుద్దీన్, రిటైర్డ్ డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మొదలగు వారు పాల్గొనటం జరిగింది

# ఇందిరమ్మ ఇళ్లు - పేదవారి ఆత్మగౌరవానికి నిలువెత్తు ప్రతీక

- దీపావళి, దసరా వేడుకలు ఈ ఏడాది స్వంత ఇంట్లో జరుపుకోండి
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే : ఆది శ్రీనివాస్



వేములవాడ, (ప్రశ్న న్యూస్) పేదల ఆత్మగౌరవానికి నిలువెత్తు చిహ్నంగా నిలిచే 'ఇందిరమ్మ ఇల్లు' పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం మేడిపల్లి మండల కేంద్రంలోని పిఎన్ఆర్ గార్డెన్స్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భీమారం, మేడిపల్లి మండలాల పరిధిలోని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు పంపిణీ చేశారు.? ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "సొంత ఇల్లు కలిగి ఉండడం పేదల కల. ఆ కలను నిజం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. వచ్చే దీపావళి, దసరా పండుగలను లబ్ధిదారులు తమ సొంత ఇంట్లో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నాం" అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుకను ఉచితంగా అందిస్తోందని, నాణ్యతతో కూడిన నిర్మాణం కోసం అధికారులు పర్యవేక్షణ చేపడతారని ఆది వివరించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పాల్గొన్నారు. రెండో విడతగా మొత్తం 397 మందికి ఇళ్ల మంజూరు ఉత్తర్వులు పంపిణీ చేయడం జరిగిందని అధికారులు తెలిపారు.

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా "బోనాల పండుగ"

- వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్: ఆది శ్రీనివాస్
- స్వయంగా బోనం ఎత్తిన ప్రభుత్వ విప్ "ఆది శ్రీనివాస్"



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ నియోజకవర్గం,జగిత్యాల జిల్లా, భీమారం మండలంలోని రాజలింగంపేట గ్రామంలో బుధవారం శ్రీ పోచమ్మ, పెద్దమ్మ తల్లుల బోనాల మహోత్సవాలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గ్రామానికి విచ్చేసి, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి పండుగ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ వేడుకలో భాగంగా ఆయన స్వయంగా బోనం ఎత్తుకుని శ్రీ పెద్దమ్మ తల్లిని దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజల క్షేమసౌఖ్యాల కోసం తల్లిని మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బోనాల పండుగ మన ఆనవాయితీతో కూడిన గొప్ప ఉత్సవం. ఇలాంటి పండుగలు మన సమాజాన్ని ఏకతాటిపైకి తీసుకొచ్చే శక్తి కలిగినవి. ప్రజల ఆరోగ్యం,శాంతి, సమృద్ధి కోసమే తల్లిని ప్రార్థించాను," అని వెల్లడించారు.



### బాబోయ్ స్విమ్మింగ్ పూల్‌లో
# అనసూయ రచ్చ..

అందాల ముద్దుగుమ్మ అనసూయ నిత్యం వార్తలలో నిలుస్తుంటుంది. ఈ అమ్మడు ఏం చేసిన అది వార్తనే. ఈ మధ్య అనసూయ కొత్తింటి గృహప్రవేశం చేసింది. అత్యాధునిక సౌకర్యాలతో కూడిన విలాసవంతమైన ఇంటిలో అడుగుపెట్టింది. ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఆ తర్వాత వెంటనే కుమారుడి ఉపనయనం వేడుక కూడా జరిపింది. అందుకు సంబంధించిన ఫొటోలని కూడా సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇక ఈ వేడుకలు పూర్తైన వెంటనే ఫ్యామిలీతో కలిసి శ్రీలంకలో వాలింది. సమ్మర్ వెకేషన్‌లో భాగంగా శ్రీలంకకి వెళ్లిన అనసూయ..అక్కడ తమ ఎంజాయ్‌మెంట్‌కి సంబంధించిన ప్రతి విషయాన్ని ఇన్‌స్టా ద్వారా షేర్ చేస్తుంది.తాజాగా అనసూయ తన సోషల్ మీడియాలో కొన్ని ఫొటోలను షేర్ చేసింది. ఫ్యామిలీతో కలిసి వెకేషన్‌కు వెళ్లిన ఫొటోలను తన సోషల్ మీడియాలో షేర్ చేసింది అనసూయ. ఈ క్రమంలో అనసూయ అభిమానులకు బికినీ ట్రీట్ ఇచ్చింది. తన ఇద్దరు కుమారులు, భర్తతో ఆహ్లాదంగా గడుపుతూ స్విమ్మింగ్ పూల్‌లో ఎంజాయ్ చేస్తున్న ఫొటోలు, వీడియోలు షేర్ చేసింది. గతంలో కూడా అనసూయ పలు సందర్భాలలో బికినీ ఫొటోలు షేర్ చేసి ఫ్యాన్స్ కి మాంచి కిక్ ఇచ్చింది. మరోవైపు స్విమ్మింగ్ పూల్ లో అనసూయ తన భర్తతో రొమాంటిక్ గా కనిపించింది. ఇక అనసూయ మరి కొద్ది రోజుల పాటు శ్రీలంకలోనే ఉండనుండగా, ఇంకెన్ని ట్రీట్స్ ఇస్తుందో అని ఫ్యాన్స్ ముచ్చటించుకుంటున్నారు. న్యూస్ రీడర్‌గా కెరీర్ మొదలు పెట్టిన అనసూయ..ఆ తర్వాత యాంకర్‌గా అలరించింది. ఇక నటిగాను అదరగొడుతుంది. ఈ బ్యూటీ. క్షణం, రంగస్థలం,కథనం, విమానం , పుష్ప, కిలాడి మొదలగు సూపర్ హిట్ సినిమాల్లో నటించి నటిగా తనకు ఎదురులేదనిపించింది. రంగస్థలం సినిమా తర్వాత అనసూయ వరుస సినిమాల్లో నటిస్తూ బిజీ ఆర్టిస్ట్‌గా మారిపోయింది.. హీరోయిన్లతో సమానంగా అనసూయ క్రేజ్ ఉందంటే.. ఆమె ప్రభావం ఎంతలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక సోషల్ మీడియాలో చెక్కుచెదరని అభిమానాన్ని సొంతం చేసుకొని మిలియన్ల సంఖ్యలో ఫాలోవర్స్ సంపాదించుకుంటుంది ఈ ముద్దుగుమ్మ.

### ప్రాణాంతక లివర్ క్యాన్సర్ బారిన
# పడిన ప్రముఖ నటి..



ప్రముఖ టీవీ నటి దీపికా కాకర్ ప్రాణాంతక లివర్ క్యాన్సర్ బారిన పడ్డారు. ఈ విషయాన్ని ఆమే స్వయంగా సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. గత కొన్ని రోజులుగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతున్న ఆమె ట్రీట్‌మెంట్ తీసుకున్నారు. అయినప్పటికీ నొప్పి తగ్గకపోగా పెరుగుతోంది. దీంతో స్కానింగ్ చేయించుకోగా క్యాన్సర్‌గా తేలింది. లివర్‌లో టెన్నిస్ బాల్ సైజులో టూమర్ ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. ఆ కణితి ప్రమాదకర దశలో ఉందని పేర్కొన్నారు. స్టేజ్ 2 దశలో ఉన్న క్యాన్సర్‌గా వైద్యులు నిర్ధరించారు. ఈ విషయాన్ని నటి ఇన్‌స్టా స్టోరీస్ ద్వారా అభిమానులతో షేర్ చేసుకున్నారు. 'గత కొన్ని వారాలుగా గడ్డు పరిస్థితుల్ని ఎదుర్కొంటున్నాం. నా కడుపు పైభాగంలో విపరీతమైన నొప్పి కారణంగా ఆసుపత్రి చుట్టూ తిరగాల్సి వచ్చింది. వైద్య పరీక్షల్లో కాలేయంలో టెన్నిస్ బాల్ పరిమాణంలో కణితిని వైద్యులు గుర్తించారు. ఆ కణితి ప్రమాదకర దశలో ఉంది. స్టేజ్ 2 దశలో ఉన్న క్యాన్సర్‌గా వైద్యులు నిర్ధరించారు. ఈ ప్రాణాంతక లివర్ క్యాన్సర్‌ను ధైర్యంగా ఎదుర్కోవాలని నిర్ణయించుకున్నాను. దైవబలం, అభిమానుల ఆశీర్వాదాలు, ఆదరణతో ఈ ప్రమాదాన్ని విజయవంతంగా అధిగమిస్తాను' అని దీపికా కాకర్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. ఈ పోస్ట్ చూసిన నెటిజన్లు, అభిమానులు దీపిక కక్కర్ త్వరగా కోలుకోవాలంటూ కామెంట్స్ చేస్తున్నారు. కాగా గత నెల జమ్ము కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడి నుంచి దీపిక కాకర్ ఫ్యామిలీ తృటిలో తప్పించుకున్న విషయం తెలిసిందే. దీపికా కాకర్ తన భర్త షోయబ్ ఇబ్రహీం గత నెల జమ్ముకశ్మీర్‌కు వెళ్లారు. అక్కడ బైసరాన్ వ్యాలీని కూడా సందర్శించారు. ఈ సందర్శన అనంతరం వారు అక్కడి నుంచి వెళ్లిపోయారు. వారు తమ వెకేషన్‌ను ముగించుకున్న కొన్ని గంటల్లోనే అక్కడ ఉగ్రదాడి జరిగింది. ఈ విషయాన్ని దీపికా-షోయబ్ జంట సోషల్ మీడియా ద్వారా పంచుకున్న విషయం తెలిసిందే.

### స్వచ్ఛమైన అనుబంధాల్ని
# చూపించాం



'ప్రస్తుతం విలువలతో కూడిన సినిమాలు రావడం తగ్గిపోయింది. ఈ కథలోని కుటుంబ భావోద్వేగాలు కట్టిపడేశాయి. ఇందులోని ప్రతీ పాత్రకు ప్రేక్షకులు వ్యక్తిగతంగా కనెక్ట్ అవుతారు' అన్నారు రూపేశ్. స్వీయ నిర్మాణంలో ఆయన హీరోగా నటించిన 'షష్టిపూర్తి' చిత్రం ఈ నెల 30న విడుదలకానుంది. రాజేంద్రప్రసాద్, అర్చన ప్రధాన పాత్రల్లో నటించారు. పవన్‌ప్రభ దర్శకుడు. ఈ సందర్భంగా మంగళవారం హీరో, నిర్మాత రూపేశ్ కుమార్ విలేకరులతో మాట్లాడారు. సినిమాలో స్వచ్ఛమైన ప్రేమను, కుటుంబ అనుబంధాల ఔన్నత్యాన్ని చూపిస్తున్నామన్నారు.'ఈ సినిమాలో రాజేంద్రప్రసాద్ కొడుకుగా కొత్త నటుడైతే బాగుటుంది..ఎలాంటి అంచనాలు లేకుండా సినిమా చూస్తారని దర్శకుడు భావించారు. దాంతో నేను ఈ ప్రాజెక్ట్‌లోకి ఎంటరయ్యాను' అన్నారు. ఇళయరాజా, తోట తరణి వంటి లెజెండ్స్ ఈ సినిమా కోసం పనిచేశారని, ఇళయరాజా మ్యూజిక్ సినిమా స్థాయిని పెంచిందని తెలిపారు. 'కథాబలం ఉంది కాబట్టే పెద్ద టెక్నీషియన్స్ ఈ సినిమాలో భాగమయ్యారు. కీరవాణిగారు అడిగిన వెంటనే పాట రాసిచ్చారు. ఈ సినిమాలో అందమైన ప్రేమకథ కూడా ఉంటుంది. ఇలాంటి సెన్సిబుల్ స్టోరీ ఇటీవలకాలంలో రాలేదు. రెండు రాష్ట్రాల్లో భారీ స్థాయిలో విడుదల చేస్తున్నాం' అన్నారు.



# టాటూలు వేయించుకోకండి..
### అభిమానులకు సమంత కీలక సలహా

టాలీవుడ్ అగ్రతార సమంత రూత్ ప్రభు టాటూల విషయంలో తన అభిమానులకు కీలకమైన సలహా ఇచ్చింది. మీరు ఎప్పటికీ, ఎప్పటికీ టాటూ వేయించుకోవద్దు అని ఆమె చెప్పుకోచ్చారు. కాగా ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. గతంలో సమంత తన శరీరంపై మూడు టాటూలు వేయించుకున్న విషయం తెలిసిందే. వీటిలో రెండు ఆమె మాజీ భర్త నాగ చైతన్యకు సంబంధించినవి కావడం గమనార్హం.ఆమె తొలి సినిమా 'ఏ మాయ చేశావే' పేరులోని మొదటి అక్షరాలు YMC ఆమె మెడ వెనుక భాగంలో ఉన్నాయి. Chay టాటూ: ఆమె పక్కటెముకల మీద నాగ చైతన్య ముద్దు పేరు అని పచ్చబొట్టు వేయించుకున్నారు. రెండు బాణాలు: ఆమె మణికట్టుపై రెండు బాణాల గుర్తు ఉంటుంది. దీని అర్థం "మీ స్వంత వాస్తవికతను సృష్టించుకోండి" ఇదే టాటూ నాగ చైతన్యకు కూడా ఉంది.అయితే నాగ చైతన్యతో విడాకుల తర్వాత, సమంత తన టాటూల పట్ల పశ్చాత్తాపాన్ని వ్యక్తం చేసింది. గతంలో ఇన్‌స్టాగ్రామ్ Q&A సెషన్‌లో ఒక అభిమాని టాటూ ఆలోచనల గురించి అడిగినప్పుడు, ఆమె తన అభిమానులకు సలహా ఇస్తూ "ఎప్పటికీ, ఎప్పటికీ టాటూ వేయించుకోవద్దు" అని చెప్పుకోచ్చింది

# మనసు చెప్పిందే వింటాను..



అగ్ర కథానాయిక దీపికా పదుకొణె దర్శకుడు సందీప్ రెడ్డి వంగా మధ్య కోల్డ్‌వార్ జరుగుతున్న విషయం తెలిసిందే. ప్రభాస్‌తో సందీప్‌రెడ్డి వంగా తీయబోతున్న 'స్పిరిట్' చిత్రంలో కథానాయిగా దీపికను ముందుగా అనుకున్నారు. అయితే, అనూహ్యంగా ఆమెను తొలగించారు. ఆ తర్వాత తన సినిమాను లీక్ చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ సందీప్ రెడ్డి వంగా పెట్టిన ఓ పోస్ట్ చర్చకు దారి తీస్తోంది. ఈ పోస్ట్ దీపికను ఉద్దేశించే అంటూ నెటిజన్లు మాట్లాడుకుంటున్నారు. ఈ వివాదం వేళ దీపికా పదుకొణె తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.ఓ ఫ్యాషన్ షోలో పాల్గొన్న దీపిక.. జీవితంలో ఎదురయ్యే కష్టాలను అధిగమిస్తూ తన నిర్ణయాలకు కట్టుబడి ఉండటం, దృఢంగా ముందుకు సాగడం గురించి మాట్లాడారు. 'జీవితంలో బ్యాలెన్స్‌డ్‌గా ఉండాలంటే నిజాయితీ ముఖ్యం అని భావిస్తా. నేను దానికే ప్రాధాన్యం ఇస్తాను. కష్టమైన పరిస్థితులు ఎదురైనప్పుడు నా మనసు చెప్పిందే వింటాను. తర్వాతే నిర్ణయాలు తీసుకుంటాను. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొంటాను' అని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం దీపిక కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. 'స్పిరిట్'లో తొలుత దీపికా పదుకొణెను కథానాయికగా అనుకున్నారు. దర్శకుడు సందీప్‌రెడ్డి ఆమెకు సినిమా కథ మొత్తం చెప్పారట. అయితే షూటింగ్ టైమింగ్స్, రెమ్యునరేషన్ విషయాల్లో దీపికా చేసిన డిమాండ్స్ సందీప్‌రెడ్డికి కోపం తెప్పించాయట. తాను కేవలం 6 గంటలు మాత్రమే పనిచేస్తానని, 30కోట్ల పారితోషికంతో పాటు అదనంగా జీఎస్టీ చెల్లించాలని, తనతో పాటు 20 మంది సిబ్బంది జీతభత్యాలను నిర్మాతలే చెల్లించాలని, వారికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు చూసుకోవాలని దీపిక డిమాండ్ చేసినట్లు ప్రచారం జరుగుతున్నది. అందుకే ఆమెను సినిమా నుంచి తప్పించారని టాక్. ఈ నేపథ్యంలో సందీప్‌రెడ్డి చేసిన తాజా ట్వీట్ సంచలనంగా మారింది. పరోక్షంగా దీపికను ఉద్దేశించే ఆయన ఈ ట్వీట్ చేశారంటున్నారు. 'అధికారికంగా ఒప్పందం చేసుకోకపోయినా.. కథ ఎవరికీ చెప్పొద్దనే నియమాన్ని పాటించాలి. నీపై నమ్మకంతో కథ మొత్తం చెప్పాను. కానీ నువ్వు కథను రివీల్ చేసి నీ నిజస్వరూపం ఏమిటో బయటపెట్టుకున్నావు. ఒక సినిమా కోసం కొన్నేళ్లు కష్టపడాలి. అది నీకు తెలియదు. అర్థం కాదు కూడా. అయినా భయపడేది లేదు. నువ్వు కథ మొత్తం చెప్పినా నాకేమి ఫరక్ పడదు' అంటూ సందీప్‌రెడ్డి వంగా ఫైర్ అయ్యారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్‌గా మారింది.

### 'కన్నప్ప' నుంచి శ్రీకాళహస్తి
# లిరికల్ వీడియో సాంగ్ విడుదల

మంచు విష్ణు ప్రధాన పాత్రలో బాలీవుడ్ డైరెక్టర్ ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం 'కన్నప్ప'. ఈ మూవీ జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ జోరుగా ప్రమోషన్స్ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన మూవీ పోస్టర్లు, పాటలు, టీజర్లు, ట్రైలర్ కన్నప్పపై భారీ అంచనాలు నెలకొల్పాయి. ఇక, ఈ మూవీ ద్వారా మోహన్ బాబు మనవరాళ్లు, విష్ణు కూతుళ్లు అరియానా, వివియానా కూడా తెరంగేట్రం చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే వారి తాలూకు పోస్టర్లను మేకర్స్ విడుదల చేశారు.ం

ఇక, ఈ చిత్రంలో భాగంగా ఈ సోదరిమణులు శ్రీకాళహస్తి స్థలపురాణాన్ని వివరించే లిరికల్ వీడియోను తాజాగా చిత్రబృందం విడుదల చేసింది. తెలుగుతో పాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో ఈ పాటను రిలీజ్ చేశారు. కాగా, ఈ చిత్రంలో రెబల్ స్టార్ ప్రభాస్ అతిథి పాత్రలో కనిపించనున్న సంగతి తెలిసిందే. అలాగే మోహన్ బాబు, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, శరత్ కుమార్, కాజల్ అగర్వాల్ తదితరులు ఇతర



## యుగపురుషుడికి ఘనంగా 102 వ జయంతి వేడుకలు.



శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్ ) శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలతో పట్టణ అధ్యక్షులు గెడిపూడి విజయకుమార్ సూచనలతో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి ముఖ్యాథిదిగా పాల్గొని స్దానిక ఆర్టీసి బస్టాండు దగ్గర గల అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలతో అలంకరించి వారికి ఇష్టమైన పాలకోవ పెట్టి అన్న గారి 102 వ జయంతి వేడుకను తెలుగు తమ్ముళ్ళు, తెలుగు మహిళలు మరియు అన్నగారి అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఈ జయంతి వేడుకలో బొజ్జల రిషితా రెడ్డి మాట్లాడుతూ యుగపురుషుడు విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు తెలుగు వారి ఆరాధ్య దైవం తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు, సంక్షేమానికి కొత్త బాట చూపిన సంఘ సంస్కర్త అన్న నందమూరి తారక రామారావు 102వ జయంతి జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని పేద ప్రజలకు కూడు గూడు గుడ్డ అనే మూడు అవసరాలను తీర్చడమే తన జీవితాశయంగా భావించిన ధీరోదాత్తుడు అన్న ఎన్టీఆర్ అని అన్నారు. జయంతి వేడుకలో పాల్గొన్న నాయకులు మనిరాజ నాయుడు గుర్రప్పశెట్టి షాకీరాలి సుబ్బయ్య ఖాదర్ భాష జీలానీ భాషా డివి నారాయణ గోఫినాథ్ వెంకటేశ్ చౌదరి కెవి ప్రతాప్ మురళి ఎమ్మెస్ రెడ్డి ఆర్ముగం భాస్కర్ గౌడ్ వెంకటరమణ అస్మత్ అశోక్ ఖాదర్ వలి ప్రవీణ్ చౌదరి బాలాజి శివారెడ్డి మణి శేఖర్ కరీమ్ సిద్దులయ్య తెలుగు మహిళలు సుమతి మల్లీశ్వరి రేణుకాదేవి కుమారి అనూషా అమరావతి పద్మ చంద్రకళ చంద్రమ్మ సుభాషిణి అములు మాధవి తదితరులు జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.

## పోలేరమ్మ అమ్మవారి జాతర



శ్రీకాళహస్తి(ప్రశ్నా న్యూస్) శ్రీకాళహస్తి రూరల్ మండలంలోని బీవీ పురం గొల్లపల్లి గ్రామం లోని పోలేరమ్మ అమ్మవారి జాతర సందర్భంగా అమ్మవారికి సారె సమర్పించి అమ్మవారిని దర్శించుకుని శ్రీకాళహస్తి ప్రజలు ఎల్లవేళలా అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపిన బొజ్జల రిషిత రెడ్డి ఈ కార్యక్రమంలో ఏంపేడు రవీంద్రారెడ్డి వేంకట సుబ్బరెడ్డి, పుల్లురు కృష్ణ రెడ్డి దేవేంద్ర, సుబ్రహ్మణ్యం మరియు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి మరో ముద్ద అరెస్ట్ శ్రీకాళహస్తిలో



శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్ ) తేది 26-05-2025 న సాయంత్రం సుమారు 06 గంటల సమయంలో శ్రీకాళహస్తి 2 టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ డి. నాగార్జున రెడ్డి కి వచ్చిన గంజాయి రవాణా సంబంధిత సమాచారం ఆధారంగా ఒరిస్సా రాష్ట్రం నుండి తమిళనాడు రాష్ట్రం, అంబత్తూరు ప్రాంతానికి గంజాయి తరలిస్తున్న ముగ్గురు ముఠా సభ్యులు శ్రీకాళహస్తి ఎంజిఎం ఆసుపత్రి సర్కిల్ వద్ద, చెన్నై వెళ్ళే బస్ కోసం ఎదురు చూస్తుండగా, వారిని పట్టుకుని వారిపై కేసు నమోదు చేసి నిన్న జైలుకు పంపడం జరిగింది. ఆ ముఠా కి సంబందించిన మరో ముద్దాయిని ఈ దినం తేది 27.05.2025 సుమారు 11.00 గంటలకు శ్రీకాళహస్తి ఆర్టీసీ బస్టాండ్ వద్ద అరెస్ట్ చేసి కోర్టు కు పంపడమైనది. అరెస్టు చేయబడిన ముద్దాయి వివరాలు ఎం.సురేష్ వయస్సు 48 సంవత్సరాలు తండ్రి పేరు మాధవన్ ఇల్లు నెం:6 ఇందిరాగాంధీ నగర్ దేవరాజపురం పట్టాభిరామ్ తిరువళ్లూరు జిల్లా తమిళనాడు రాష్ట్రం కులం: ముదలియర్ విచారణలో అరెస్టు చేసిన ముద్దాయిపై తమిళనాడులో సుమారు 38 క్రిమినల్ క్రిమినల్ కేసులు ఉన్నట్లు మరియు అతను అక్కడ రౌడీ షీటర్ అని గుర్తించబడింది.

## మహానాడు లో టీడీపీ ఎమ్మెల్యేలు మంత్రులు



శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్) ఈరోజు కడపలో జరిగిన మహానాడు కార్యక్రమంలో సహచర టీడీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు టీడీపీ నాయకులతో కలిసి పాల్గొనడం జరిగింది. దేవుని గడప కడపలో జరిగిన ఈ మహానాడుకు రాష్ట్ర నలుమూలల నుంచి ప్రతి గడప నుంచి టిడిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. మహానాడు వేదిక ప్రవేశపెట్టిన తీర్మానాలు ఆమోదించిన తీర్మానాలు భవిష్యత్తు తరాలకు బంగారు భవితనిస్తాయని నేను విశ్వసిస్తున్నాను.

# మృత్యువాతలో కోడెలు..! నిద్రావస్థలో అధికారులు..!!

**- వేములవాడ ఆలయ గోశాల పరిస్థితిపై బీజేపీ ఆవేదన**

**- తక్షణమే కోడెల సంరక్షణ చర్యలు తీసుకోవాలి - భాజపా పట్టణాధ్యక్షులు : రాపెల్లి శ్రీధర్**





వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానానికి చెందిన గోశాల పరిస్థితి దయనీయంగా మారిందని బీజేపీ పట్టణ శాఖ ఆరోపించింది. బుధవారం ఆలయ గోశాలను పరిశీలించిన అనంతరం బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ మీడియాతో మాట్లాడుతూ, అక్కడి వాస్తవ పరిస్థితులను తీవ్రంగా విమర్శించారు. "ప్రతి సంవత్సరం భక్తులు సమర్పించే కోడె మొక్కులతో కోట్లాది రూపాయల ఆదాయం దేవస్థానానికి వస్తోందని, అదనంగా భక్తులు కోడెల కోసం గడ్డిమోపులు సమర్పిస్తున్నా,గోశాలలో కోడెలకు సరైన నిర్వహణ లేకపోవడం బాధాకరం," అని ఆయన అన్నారు. ప్రస్తుతం గోశాలలో బురద,మురుగు నీరు పేరుకొని,అనారోగ్య పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. గోశాలలో మూడునుంచి నాలుగు వందల కోడెలకు మాత్రమే వసతులు ఉన్నప్పటికీ, ప్రస్తుతం అక్కడ 1200 పైచిలుకు కోడెలు ఉన్నాయని వివరించారు. కోడెలను రైతులకు పంపిణీ చేయకుండా నిర్లక్ష్యంగా వదిలిపెడుతున్నారని విమర్శించారు. "ప్రతిరోజూ గోశాలలో రెండు నుంచి మూడు కోడెలు చనిపోతున్నా అధికారులు స్పందించడం లేదు" అని మండిపడ్డారు. తక్షణమే గోశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, తగిన సంఖ్యలో షెడ్లు నిర్మించడం,అవసరమైన సిబ్బంది,మందులు అందుబాటులో ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఇందుకు సంబంధించి చర్యలు తీసుకోకపోతే బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ పరిశీలనలో భాజపా పట్టణ ఉపాధ్యక్షులు కట్కం శ్రీనివాస్,యువ మోర్చా ఉపాధ్యక్షులు బుర్ర మనీష్ గౌడ్, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు తడుక రాజు, ప్రధాన కార్యదర్శి నేరెళ్ల సాయి, బచ్చు వంశీ, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు కు అక్రమ నిర్మాణాల పై ఫిర్యాదు చేసిన పట్టించుకోరా: బాపట్ల కృష్ణమోహన్

**- అక్రమాలకు వత్తాసు పలకడమే మీ కర్తవ్యమా.?**

**- ప్రభుత్వం ఇస్తున్న జీతాలు తీసుకొని అక్రమ మార్గంలో అక్రమాలకు వత్తాసు పలుకుతారా.?**

**- టౌన్ ప్లానింగ్ ఏసిపి, సెక్షన్ ఆఫీసర్ కు అక్రమ నిర్మాణాలు తెలిసిన డిప్యూటీ కమిషనర్ మాట జవదాటరా.?**

**- రాజకీయ నాయకులకు వత్తాసు పలకడమే మీ డ్యూటీనా.?**

**- మున్సిపల్ శాఖ మంత్రి రేవంత్ రెడ్డి గ్రేటర్ హైదరాబాదులో అక్రమ నిర్మాణాల పై విచారణ చేపట్టండి**





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా బాధ్యతలు స్వీకరించాక తెలంగాణ రాష్ట్రంలో అక్రమాల పై ఉక్కు పాదం మోపుతాడని పిసిసి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు బీ ఆర్ఎస్ ప్రభుత్వం పై రాజీలేని పోరాటం చేసి ఎన్నో అపజయాలను ఎదుర్కొని నిలదొక్కుకొని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్ద దించే అంతవరకు రేవంత్ రెడ్డి వెనకడుగు వెయ్యలేదని తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారులకు తీసుకొచ్చాక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చడానికి ప్రజావాణి కార్యక్రమాన్ని రేవంత్ రెడ్డి ఏర్పాటు చేశారని అలాంటి కార్యక్రమాన్ని గ్రేటర్ మున్సిపల్ అధికారులు కాలయాపనకు ఉపయోగిస్తూ కాలయాపన చేస్తున్నారని ప్రజా సంకల్పం ఉత్తమ జర్నలిస్టు అవార్డు గ్రహీత బాపట్ల కృష్ణమోహన్ అన్నారు. గ్రేటర్ హైదరాబాదులో ఎన్నో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన అధికారులు వాటి పై చర్యలు తీసుకోవడం లేదని, మున్సిపల్ శాఖ మంత్రి గా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించి నా తర్వాత గ్రేటర్ హైదరాబాదులో అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించవద్దని టౌన్ ప్లానింగ్ అధికారులకు తెలిపిన బీఆర్ఎస్ ప్రభుత్వంలో పనిచేసిన టౌన్ ప్లానింగ్ అధికారులకు గత ప్రభుత్వంలో అక్రమాలకు వత్తాసు పలికిన అధికారులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కూడా అదే విధంగా అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్నారని అలాంటి అధికారుల పై శాఖా పరమైన చర్యలు చేపట్టాలని బాపట్ల కృష్ణమోహన్ డిమాండ్ చేశారు. ఉప్పల్ సర్కిల్లో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని అక్రమ నిర్మాణాల పై డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులుకు, టౌన్ ప్లానింగ్ ఏసీపీకి, టౌన్ ప్లాన్ సెక్షన్ ఆఫీసర్ కు, లికిత పూర్వకంగా ఫిర్యాదులు చేసిన పట్టించుకోకుండా అక్రమాలకు వత్తాసు పలుకుతున్నారని, ఆర్టిఏ ద్వారా నిర్మాణాలు చేపడుతున్న వాటిపై వివరాలను అడిగినా కూడా అధికారులు ఇవ్వడం లేదని, కాలయాపన చేస్తున్నారని, మున్సిపల్ అధికారులకు ఫోన్ చేసిన ఫోన్ ఎత్తకుండా ఉంటున్నారని ప్రజా సమస్యలను తెలుపుదామంటే అధికారులు ఏ సమయంలో ఆఫీసులో ఉంటారో కూడా తెలియదని, ఆఫీసులో ఫిర్యాదు చేసి వచ్చిన పట్టించుకోకుండా అక్రమ నిర్మాణాలకు ఉప్పల్ టౌన్ ప్లానింగ్ అధికారులు వత్తాసు పలుకుతున్నారని, కాసులు కనబడితే అక్రమ నిర్మాణాలు వీరికి కనపడవా అని ప్రశ్నించారు. రామంతాపూర్ పెద్ద చెరువు ప్రక్కన బఫర్ జోన్ లో నిర్మాణాలు చేపడుతున్నారని ఫిర్యాదులు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడంలేదని డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారులు పనిచేస్తున్నారని, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకుల కనుసైగల్లో ఉప్పల్ మున్సిపల్ అధికారులు పనిచేస్తున్నారని ప్రతి డివిజన్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, ట్విట్టర్ ఎక్స్ ద్వారా టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి ఉప్పల్ సర్కిల్ మున్సిపల్ అధికారులకు వివరాలను పంపించామని అధికారులు ఎక్స్ ట్విట్టర్ ద్వారా మాకు సమాచారం ఇచ్చిన ఉప్పల్ మున్సిపల్ అధికారులు అలాంటి వాటి పై చర్యలు చేపట్టకుండా కాలయాపన చేస్తున్నారని ఉప్పల్ సర్కిల్లో చైన్ మేన్ ల కనుసైగల్లో అధికారులు పనిచేస్తున్నారని డివిజన్లో ఎక్కడ అక్రమ నిర్మాణం జరిగిన ముందుగా చేన్ మ్యాన్ లకే సమాచారాన్ని ఇస్తున్నారని తద్వారా చైన్ మాన్లు అక్రమ నిర్మాణ దారులతో ఒప్పందాలు చేసుకొని అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్నారని, ఎన్నో రోజుల నుంచి ఇక్కడ చేన్ మ్యాన్లుగా పనిచేస్తున్న వారికి స్థాన చలనం లేకుండా ఉప్పల్ సర్కిల్లోనే అధికారులు ఉండే ఏర్పాటు చేసుకుంటున్నారని, ఉప్పల్ మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఏసిపి, సెక్షన్ ఆఫీసర్ కు అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని దినపత్రికల ద్వారా తెలిపిన అధికారులు మాత్రం ఎక్కడా పర్యటించకుండా కార్యాలయం లోనే కూర్చుని అక్రమ నిర్మాణదారుల్ని కార్యాలయానికి పిలిపించుకొని తమకు కావలసిన పనిని సునాయాసంగా చైన్ మాన్ ల ద్వారా చేపడుతున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులు ఏసీ రూముల్లో కూర్చోకుండా ప్రజా సమస్యలను తెలుసుకోవాలని అధికారులకు తెలిపిన ఉప్పల్ సర్కిల్ అధికారులు నిర్మాణాలు చేపడుతున్న వాటి పై చర్యలు తీసుకోకుండా కార్యాలయంలోనే కాలయాపన చేస్తున్నారని, టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్మాణదారులకు అనుమతులు ఇచ్చిన పత్రాలను ఆర్టిఏ ద్వారా నిర్మాణం చేపడుతున్న వాటిపై సమాధానమడిగిన కాలయాపన చేస్తున్నారని తెలిపారు. దినపత్రికల్లో ఉప్పల్ టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్నారని కథనాలు ప్రచురించిన టౌన్ ప్లానింగ్ అధికారుల్లో మార్పు రావటం లేదని టౌన్ ప్లానింగ్ అధికారులకు రాజకీయ నాయకుల అండదండలు ఉండడంతో భారీగా అక్రమ నిర్మాణాలకు టౌన్ ప్లానింగ్ అధికారులు వత్తాసు పలుకుతున్నారని, జరగరాని సంఘటన జరిగితే దానికి బాధ్యతలూ అనుమతులు ఇచ్చిన అధికారుల లేక అక్రమ నిర్మాణం ప్రోత్సహించిన రాజకీయ నాయకుల ఎవరు బాధ్యత వహిస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారని అన్నారు. ఉప్పల్ టౌన్ ప్లానింగ్ అధికారుల పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తున్నామని ఉప్పల్ సర్కిల్లో అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించిన మున్సిపల్ అధికారులకు, టౌన్ ప్లానింగ్ అధికారులకు మున్సిపల్ శాఖ మంత్రి రేవంత్ రెడ్డి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ పాటిల్ శాఖపరమైన విచారణ జరిపి అధికారుల పై చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడైనా అవినీతి అక్రమాలు జరిగితే సహించేది లేదని పదేపదే అధికారులకు తెలిపిన అధికారుల్లో మాత్రం మార్పు రావట్లేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక టౌన్ ప్లానింగ్ అధికారుల్లో మార్పు రాలేదంటే అధికారంలో ఎవరు ఉన్నా అక్రమాలకు వత్తాసు పలుకుతారా అని కృష్ణమోహన్ ప్రశ్నించారు. ఉప్పల్ సర్కిల్ అధికారుల పై ఏసీబీ అధికారుల చే విచారణ చేపడితే ఉప్పల్ సర్కిల్లో ఎన్ని అక్రమ నిర్మాణాలు చేపట్టారో తెలుస్తుందని అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలికే అవినీతి మున్సిపల్ అధికారులకు టౌన్ ప్లానింగ్ అధికారులకు మున్సిపల్ శాఖ మంత్రి రేవంత్ రెడ్డి ఎలా దారిలో పెడతాడో చూడాలి.

## మేడ్చల్ చెక్ పోస్ట్ ను సందర్శించి సలహా సూచనలు తెలిపిన డిసిపి కోటిరెడ్డి



మేడ్చల్( ప్రశ్న న్యూస్) మేడ్చల్ చెక్ పోస్ట్ ను మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి, ఏసిపి శంకర్ రెడ్డి లు సందర్శించారు. సిబ్బందికి విధులు బాధ్యతలను వివరించారు. విధి నిర్వహణలో ఉన్నప్పుడు చేయవలసిన పనులను చేయకూడని పనులను వివరించారు. ఇటీవల శంషాబాద్ లో జరిగిన ప్రమాదం గురించి వివరిస్తూ పెట్రోల్ మొబైల్ యూనిట్లు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై వివరిస్తూ వాటిపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం మేడ్చల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి దర్యాప్తు అధికారులందరికి పలు సలహాలు సూచనలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ సిఐ సత్యనారాయణ, ఎస్ఐలు పాల్గొన్నారు.

## బోయినిపల్లి మండలభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్ సేవలు అభినందనీయం

**- బోయినిపల్లి సెస్ డైరెక్టర్ : కొట్టెపల్లి సుధాకర్**




బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) చొప్పదండి నియోజకవర్గం, రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల అభివృద్ధికి దోహదపడుతున్న చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం,జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా లను బోయినిపల్లి సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్ బుధవారం మండల పర్యటనకు విచ్చేసిన సందర్భంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం పట్ల నిబద్ధతతో పనిచేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం సూచనల మేరకు, ప్రభుత్వ పక్షాన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బోయినిపల్లి మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుండటం అభినందనీయం అని ఆయన పేర్కొన్నారు. "ఇద్దరూ ప్రజల అవసరాలను గుర్తించి, సమర్థవంతంగా సేవలందిస్తున్న తీరు ఆదర్శనీయం. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగి బోయినిపల్లి మండల అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షిస్తున్నా" అని సుధాకర్ సభా ముఖంగా వెల్లడించారు.

# కబ్జాకోరుల నుండి శ్రీ పంచలింగాల స్వామి

# ఆలయ భూమిని పరిరక్షించండి

## - రాష్ట్రీయ వానర సేన

- పంచలింగాల స్వామి ఆలయ భూమి పరిరక్షణలో ప్రభుత్వం నిర్లక్ష్యం
- కోర్టు ఉత్తర్వులను సైతం పట్టించుకోని అధికారులు.
- కబ్జా కోరులకు వత్తాసు పలుకుతున్న అధికారులు
- ఎన్నిసార్లు పిర్యాధు చేసినను చలనంలేని అధికార యంత్రాగం.
- కబ్జాకోరులకు వంత పాడే అధికారులపై చర్యలేవి.
- కోర్టు ఉత్తర్వులను పాటించని వారిపై కోర్టు దిక్కార నేరంపై చర్యలు తీసుకోవాలి.



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** శ్రీ పంచలింగాల దేవాలయ పవిత్ర భూమిని రక్షించాలనే పిలుపుతో ధర్మం, న్యాయం, అపార భక్తికి ప్రతీక అయిన మహనీయురాలు మహారాణి అహల్యా బాయి హెూల్కర్ జీ 300వ జయంతిని రాష్ట్రీయ వానరసేన (ఆలయ భూముల కాపలాదారు) ఆద్వర్యంలో బుదవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పంచలింగాల స్వామి దేవాలయంలో పవిత్ర శివాభిషేకాన్ని నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం శ్రీ పంచలింగాల దేవాలయం భూమి పవిత్రత, వారసత్వం, ఆలయ భూముల హక్కును రక్షించాలనే సంకల్పానికి ప్రమానంగా నిలిచింది. అనధికార, ఆక్రమణదారుల చేతిలో కబ్జాకు గురైన ఈ దేవాలయ భూమి తీవ్రమైన ప్రమాధంలో ఉందని, అయినప్పటికీ దశాబ్దాలుగా న్యాయపరమైన పత్రాలు, ప్రభుత్వ గుర్తింపులు స్పష్టంగా ఉన్నప్పటికి చర్యలు తీసుకోవడంలో అన్ని ప్రభుత్వ వ్యవస్థలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని రాష్ట్రీయ వానరసేన సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు.

బండ్లగూడ (ఫలక్ నుమా) మండల పరిధిలోని సుల్తాన్ బాగ్ లోని శ్రీ పంచలింగాల స్వామి ఆలయం సర్వే నంబర్ 6 లో 3 ఎకరాలు 14 గుంటలు (తెలంగాణ రాష్ట్ర రెవెన్యు రికార్డుల ప్రకారం 11,176 చ.మీ. ఉందని స్పష్టం చేసారు. దేవాలయ భూమి హక్కును నిరూపించే ప్రభుత్వ న్యాయ ఆధారాల ప్రకారం 1959%-%1960 పహాణిలో ఈ భూమిని దేవాలయంగా,1968%-%1987 పహాణిలో పంచలింగాల దేవాలయంగా, తెలంగాణ ల్యాడ్ రికార్డులు ప్రకారం జి.టెంపుల్. పంచలింగాల దేవాలయంగా స్పష్టంగా నమోదు చేయబడి ఉందని తెలిపారు. అలాగే ఎండోమెంట్ శాఖ గెజిట్ నోటిఫికేషన్ గజిట్ నంబర్. జి-9/26/05/1, యస్ ఎల్.నం.320, తేదీ: 25-11-2022, 1980: ఓ.పి.నంబర్.656/1990 లో యం.అర్.ఓ. అఫిడవిట్ లో అక్రమంగా దేవాలయ భూమిపై నివసిస్తున్నట్టు పేర్కొన్నారు. దీనిపై 2007 స్థానికులు ఎల్.జి.సి. కేసు నెం.87/2007 దాఖలు చేయగా 2011లో ఎలి.జి.సీ కోర్టు తీర్పు ద్వారా సయ్యద్ ఖాజా ఘౌసుద్దీన్ భూకబ్జాదారుగా పేర్కొంటు రెండు నెలల్లో భూమిని స్వాధీనం చేసుకోవాలని హైదరాబాద్ ఆర్.డి.ఓ ను ఆదేశించారు. కానీ ఇప్పటి వరకు కోర్టు ఉత్తర్వులు అమలు కాలేదని తెలిపారు. దీనిపై 2016 ఎండోమెంట్స్ అసిస్టెంట్ కమిషనర్, జోనల్ కమిషనర్, బండ్లగూడ తహసీల్దార్, డి.సీ.పి కి వెంటనే చర్యలు తీసుకోవాలని అభ్యర్థించినను వారినుండి స్పందనలేదని విమర్శించారు. అలాగే 2024%-%2025 రాష్ట్రీయ వానరసేన తరఫున పలుమార్లు ప్రతినిధుల ద్వారా ఆలయ రక్షణ కోసం ఈఓ నియామకం కోసం విజ్ఞప్తి చేయగా దానిని తిరస్కరించారని తెలిపారు.

### ప్రభుత్వ నిర్లక్ష్యం

శ్రీ పంచలింగాల స్వామి ఆలయ భూమిని కబ్జాకోరుల కభందహస్తాల నుండి రక్షించే నేపద్యంలో రాష్ట్రీయ వానరసేన ఆద్వర్యంలో సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదని, ఈ అంశంపై వెంటనే స్పందించి కబ్జాకోరులపై చట్టరిత్య చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి, దేవాధాయ శాఖ మంత్రికి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, దేవాధాయశాఖ కార్యదర్శికి, కమీషనర్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్, ఆర్.డి.ఓ హైదరాబాద్, యంఆర్ఓ బండ్లగూడ మండలం, జీఎచ్.యం.సీ కమిషనర్, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్, ఎండోమెంట్స్ కమిషనర్, ప్రజావాణి ప్రజా ఫిర్యాదు ఫోరమ్‌కు ఎక్స్ (ట్విట్టర్) ద్వార ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆక్రమణదారులు దేవాలయ భూమిలో అనధికార బోర్‌వెల్ త్రవ్వడం, నిర్మాణాలు కొనసాగించడం వంటి చర్యలు చేపడుతున్నారని, ఈ చర్యలకు ఏఐఎంఐఎంకు చెందిన బహదూర్‌పుర ఎమ్మెల్యే శాలిబండ కార్పొరేటర్‌ల రాజకీయ మద్దతు ఉన్నట్టు ఆరోపణలు ఉన్నాయని తెలిపారు.

### ప్రజా డిమాండ్లు - చర్యకు పిలుపు

#### రాష్ట్రీయ వానరసేన ప్రధాన డిమాడ్లు

- కోర్టు ఆదేశాలు, ప్రభుత్వ రికార్డుల ప్రకారం దేవాలయ భూమిని వెంటనే స్వాధీనం చేసుకొని రక్షించాలని,
- 2011 నాటి ఎల్.జి.సీ. కోర్టు తీర్పును నిర్ధాక్షిణ్యంగా అమలు చేయాలని
- శ్రీ పంచలింగాల స్వామి దేవాలయంకి శాశ్వత ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ను నియమించాలని
- అక్రమ బోర్‌వెల్‌ను మూసివేసి, అనధికార నిర్మాణాలను కూల్చివేయాలని,
- భూకబ్జాదారుల ఆక్రమణను నిర్లక్ష్యం చేయడం ద్వారా లేదా పరోక్ష సహకారంతో అనుమతించిన అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ప్రధాన డిమాండ్లను వెల్లడిస్తు ఇది కేవలం ఆలయ భూమి కోసం చేసే న్యాయ పోరాటం మాత్రమే కాదని ఇది ధర్మం కోసం చేసే పోరాటమని స్పష్టం చేసారు.

### అహల్యా బాయి హెూల్కర్ జీ 300వ జయంతి

ఆలయాలను నిర్మించి పోషించిన, ప్రజలకు సేవ చేసి ధర్మాన్ని కాపాడిన మహారాణి అహల్యాబాయి హెూల్కర్,ఒ మనందరినీ వారసత్వం, ధర్మం, న్యాయం ఆలయాల కోసం ఒకతాటిపై నిలిచేలా స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. ఈ నేపద్యంలో శ్రీ పంచలింగాల స్వామి ఆలయ భూమి పరిరక్షణలో భాగంగా అహల్య బాయి హెూల్కర్ 300 జయంతిని ఘనంగా నిర్వహించి పోరాటానికి నాంది పలికామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ బీజేపీ నాయకురాలు, హైదరాబాద్ లోక్‌సభ అభ్యర్థి కొంపెల్ల మాధవీ లతజీ, సీనియర్ బీజేపి నాయకులు పెరాల. శేఖర్ జీ, రాష్ట్రీయ వానరసేన జాతీయ అధ్యక్షుడు నాం రామ్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్.గిరీష్ దారమోని, భాగ్యనగర్ అధ్యక్షుడు ముకేష్ సూర్యవంశీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.మహేశ్వరం రవి చంద్ర, స్థాపక సభ్యులు చూడ మాధవరెడ్డి, ఎడ్ల కేశవరెడ్డి, మందాడి శివారెడ్డి, పంద్యం విష్ణుష్ యాదవ్, క్రియాశీల సభ్యులు.కాశయ్య, కాశంషెట్టి గోపాల్, కావేటి వెంకటేష్, కశ్యప్ రెడ్డి, అమ్రేష్ నాగేకర్, పల్స సైదులు, కట్టంగూరి సంతోష్ తో పాటు వానరసేన సభ్యులు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

# దోచుకు తింటున్న హార్డ్‌వేర్ దుకాణాలు

## - లక్షలలో నష్టపోతున్న నిర్మాణదారులు - కొనుగోలుదారులు ఎంఆర్పీ రేట్లే లేని వస్తువులు

## - గ్యారెంటీలు ఉండవు వారంటీలు అంతకన్నా ఉండవు

## - ఆయా శాఖల అధికారుల దృష్టి కొరవడిన వైనం




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** జాతకంలో నాల్గవ స్థానం బాగుంటే సొంతిల్లు కట్టుకుంటారనేది జోతిష్యులు చెప్పే అంశం. నాల్గవ స్థానం బాగుండే సంగతి మాటేమో గానీ ఇల్లు కట్టాలంటే ఒళ్లుగుల్లై తడిసి మోపెడైపోతుందన్న మాట వాస్తవం. పేదవాడి దగ్గర నుంచి ఉన్నవారి వరకు అందరూ తనకు తగ్గ స్థోమతలో ఇల్లు నిర్మించుకోవాలని కలలు కంటారు. పరిస్థితులు అనుకూలించి ఇంటి నిర్మాణం ప్రారంభిస్తే అసలు కన్నా కొసరు జాస్తి అన్నట్లుగా... ఇంటి నిర్మాణం క్షణాల్లో అయిపోతుంటే పైపై మెరుగులకు వాడే హార్డ్వేర్ వస్తువులకే అధిక వ్యయం అయిపోతుంది. వీటి విషయంలో హార్డ్వేర్ దుకాణదారులు, స్టీలు, సిమెంటు, ఇంటీరియర్ సప్లై దుకాణాలు నిబంధనలు పాటించడం లేదు. ఎంఆర్పీలు లేని వస్తువులు, నాణ్యత లేని సామాను, బిల్లులు లేని వ్యాపారం వెరసి వినియోగదారుడికి భారీ నష్టం జరుగుతోంది. ఇక దుకాణా దారులు అయితే కోట్లలో సంపాదిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. భవన నిర్మాణ రంగంపై, వ్యాపారాలపై ఇన్కమ్ టాక్స్, సేల్స్ టాక్స్ అధికారులు దృష్టి సారిస్తే కోట్ల రూపాయల అక్రమాలు బయటపడుతాయి. హార్డ్వేర్ దుకాణాలలో 10 రూపాయల ఉన్న వస్తువును 100 రూపాయల వరకు అమ్ముతున్నారని వాటికి ఎమ్మార్పీ సేల్స్ టాక్స్ లేకుండా కిలో కొనుకొచ్చి ఒక వస్తువు చొప్పున అమ్మి హార్డ్వేర్ దుకాణదారులు కోట్లు గడస్తున్నారు. వాస్తవానికి ఇంటి నిర్మాణానికి ఉపయోగించే హార్డ్వేర్ వస్తువులు చాలా తక్కువ రేట్ లో ఉంటాయి కానీ ఇక్కడ వ్యాపారాలు నిర్వహించే వాళ్ళు ఒక కొఠారిగా ఏర్పడి దోచుకోవడమే లక్ష్యంగా వస్తువులను అధిక ధరలకు అమ్ముతున్నారని 90 శాతం లాభం పొందుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అయితే ఈ హార్డ్వేర్ వ్యాపారంగంలో ఎక్కువ వరకు నార్త్ ఇండియా సంబంధించిన మార్వాడీ సామాజిక వర్గానికి చెందినవారు ఉండడంతో ఈ వ్యాపారంపై అనేక అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. చాలా తక్కువ ధరలకు లభించే వస్తువులపై ఎమ్మార్పీలు లేకుండా ఇష్టారాజ్యంగా ఎక్కువ ధరలకు అమ్ముతున్నారని సేల్స్ టాక్స్ ఇన్కమ్ టాక్స్ కట్టకుండా హార్డ్వేర్ దుకాణాలు నిర్వహించే యజమానులు ప్రభుత్వానికి తీవ్ర నష్టం కలిగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అయితే ఈ వ్యాపారంలో కొంతమంది కొటారిగా మారి నెలలో ఒకరోజు సెలవు తీసుకొని ఒక సమావేశం ఏర్పాటు చేసుకొని ఇంటి సామాగ్రి వస్తువుల రేట్లను ఎమ్మార్పీ తో సంబంధం లేకుండా వీళ్లే నిర్ణయించి అధిక ధరలకు అమ్ముతారన్న ఆరోపణలు ఉన్నాయి. దీనిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించకపోవడంతో బ్లాక్ మార్కెట్ జోరుగా సాగుతుంది అసలే ఇది జీరో దందా వ్యాపారం. ఈ హార్డ్వేర్ దుకాణాల్లో ఎక్కడ బిల్లులు ఇవ్వరు కేవలం ఒక తెల్ల చిట్టి పై రేట్లు రాసి ఇస్తారు లేదా ఎస్టిమేషన్ పేపర్లో లెక్కలు చేసి ఇస్తారు. ఇలా గ్రేటర్ హైదరాబాద్ నగరం తో పాటు తెలంగాణ వ్యాప్తంగా హార్డ్వేర్ దుకాణాలలో జీరో బిల్ వ్యాపారము సాగుతూ దుకాణాల యజమానులు కోట్లు సంపాదించుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దీనిపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

## - మహానాడులో టీడీపీ నేతల ప్రసంగాలు

## - ప్రభుత్వ ప్రాధాన్యతలను వివరించిన టీడీపీ నేతలు



కడప (ప్రశ్న న్యూస్) కడప వేదికగా జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడులో ఆ పార్టీకి చెందిన మంత్రులు, శాసనసభ్యులు, ఇతర ముఖ్య నేతలు రాష్ట్ర భవిష్యత్ ప్రణాళికలను ఆవిష్కరించారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఇదే సమయంలో గత వైసీపీ ఐదేళ్ల పాలనపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. విద్యుత్, సాగునీరు, శాంతిభద్రతలు, సంక్షేమ పథకాల అమలు, యువతకు ఉద్యోగాల కల్పన వంటి పలు కీలక అంశాలపై తమ ప్రభుత్వ ప్రాధాన్యతలను వివరించారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి విద్యుత్ రంగం కీలకమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడూ చెబుతుంటారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. దేశంలో విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత ఆంధ్రప్రదేశ్‌దేనని, 2014-19 మధ్య చంద్రబాబు రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ రాష్ట్రంగా తీర్చిదిద్దారని గుర్తుచేశారు. అయితే, 2019-24 మధ్య కాలంలో విద్యుత్ వ్యవస్థను సర్వనాశనం చేయడమే కాకుండా, 9 సార్లు ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.1.29 లక్షల కోట్ల భారం మోపారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీపై ప్రత్యేక దృష్టి సారించి, విద్యుత్ వ్యవస్థ నుంచే 5 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యుత్ సంస్కరణలకు చంద్రబాబు దేశానికే రోల్ మోడల్ అని, ఆయన పాలనలోనే 15 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నాశనం చేసిందని, జీతాలు కూడా ఇవ్వలేని స్థితికి తెచ్చిందని విమర్శించారు. ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు వరకు సాగునీటి ప్రాజెక్టులకు పెద్దపీట వేశారని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. 2014-19 మధ్య రూ.72 వేల కోట్లు నీటి ప్రాజెక్టులకు ఖర్చు చేస్తే, గత ప్రభుత్వం రూ.12 లక్షల కోట్ల బడ్జెట్‌లో కేవలం రూ.32 వేల కోట్లే కేటాయించిందని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టును చంద్రబాబు హయాంలో 72 శాతం పూర్తి చేస్తే, వైసీపీ ప్రభుత్వం దాన్ని నిర్వీర్యం చేసిందని, డయాఫ్రమ్ వాల్‌ను ధ్వంసం చేసిందని ఆరోపించారు. 2025 డిసెంబర్‌కు డయాఫ్రమ్ వాల్, 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేసి ఉత్తరాంధ్ర, రాయలసీమలకు నీరందిస్తామని చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయకుండానే గత ముఖ్యమంత్రి జాతికి అంకితం చేశారని, తాము 2026 జూన్ నాటికి పూర్తి చేస్తామని లక్ష్యం నిర్దేశించుకున్నామన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి తమ ప్రభుత్వం తొలి బడ్జెట్‌లోనే రూ.1,100 కోట్లు కేటాయించిందని, పోలవరం లెఫ్ట్ కెనాల్ పనులకు రూ.1200 కోట్లు కేటాయించి 2025 కల్లా విశాఖకు తాగునీరు అందిస్తామని వివరించారు. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డప్పగారి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ, రాయలసీమ రైతాంగం గురించి ఆలోచించిన ఏకైక పార్టీ టీడీపీ అని అన్నారు. తెలుగుగంగ, హంద్రీనీవా, గాలేరు నగరి వంటి ప్రాజెక్టులను చంద్రబాబు ముందుకు తీసుకెళ్లారని, తాము అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే హంద్రీనీవాకు రూ.3,800 కోట్లతో ఆధునికీకరణ పనులు చేపట్టామని తెలిపారు. గత ప్రభుత్వం రాయలసీమ నీటిపారుదల వ్యవస్థను నాశనం చేసిందని, పులివెందులకు కూడా టీడీపీనే నీరిచ్చిందని పేర్కొన్నారు. పోలవరం పూర్తయితే రాయలసీమ సస్యశ్యామలం అవుతుందని, దీనికోసం చంద్రబాబు పోలవరం-బనకచర్ల అనుసంధానానికి శ్రీకారం చుట్టారని వివరించారు. మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో అక్రమ కేసులు, సభలు, ధర్నాలకు అనుమతులు నిరాకరించడం వంటి చర్యలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేశారని, అందుకే 2024 ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. నారా లోకేష్ యువగళం పాదయాత్రకు ఎన్నో ఆటంకాలు సృష్టించారని, రాష్ట్రాన్ని గంజాయిమయం చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం మహిళల భద్రతకు ప్రత్యేక చట్టాలు తెచ్చిందని, గంజాయి నియంత్రణకు యాంటీ నార్కొటిక్స్, ఈగల్ వంటి విభాగాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పట్టాభిరామ్ మాట్లాడుతూ, రాజమండ్రి మహానాడు నుంచి చంద్రబాబు సంక్షేమ విప్లవానికి నాంది పలికారని, సూపర్ 6 పథకాలకు ప్రజలు భరోసా ఇచ్చారని అన్నారు. దీపం-2 పథకాన్ని గత ఏడాది నవంబర్ 1న, తల్లివందనం, అన్నదాత సుఖీభవ పథకాలను జూన్ 12న అమలు చేయనున్నట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ఆగస్టు 15న ప్రారంభిస్తామని, నిరుద్యోగులకు నెలకు రూ.3000 భృతితో పాటు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ, చంద్రబాబు సీఎం అయ్యాక రాష్ట్రంలో శాంతి పవనాలు వీచాయని, గత పాలనలో అరాచకాలు జరిగాయని విమర్శించారు. అమరావతికి 500 ఎకరాలు చాలంటూ జగన్ రెడ్డి రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీశారని ఆరోపించారు. ఎంపీ భరత్ మాట్లాడుతూ, కడప గండికోట వంటి ప్రాంతాలను అభివృద్ధి చేసి పర్యాటకాన్ని ప్రోత్సహించాలని చంద్రబాబు చూస్తున్నారని, పర్యాటక రంగంలో 2 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని అన్నారు. గత ప్రభుత్వం అరకు కాఫీని అరకు డ్రగ్స్‌గా మార్చిందని, రుషికొండను బోడిగుండు చేసిందని విమర్శించారు.

పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, రాజకీయ సభలో యోగాపై తీర్మానం చేయడం అరుదైన సంఘటన అని, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని చంద్రబాబు ఆకాంక్షిస్తారని తెలిపారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విశాఖలో నిర్వహించనున్నట్లు చెప్పారు. శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్, టీడీపీ ఒక సేవా సంస్థ అని, ఎన్టీఆర్ అడుగుజాడల్లో చంద్రబాబు నడుస్తున్నారని అన్నారు. ప్రభుత్వ సలహాదారుగా ఉన్న ఆయన, గత ప్రభుత్వం రాష్ట్రాన్ని పదేళ్లు వెనక్కి నెట్టిందని, కూటమి ప్రభుత్వం మళ్లీ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందని తెలిపారు.

# చురుకుగా కదులుతున్న రుతుపవనాలు...

## ఏపీకి భారీ వర్ష సూచన



**అమరావతి ప్రశ్నన్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రజలకు వాతావరణ శాఖ ముఖ్యమైన సమాచారం అందించింది. నైరుతి రుతుపవనాలు బుధవారం (మే 28) నాటికి రాష్ట్రమంతటా పూర్తిగా విస్తరించాయని ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. ఈ పరిణామంతో రానున్న రెండు రోజుల పాటు కోస్తాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని, దీనికి తోడు బలమైన ఈదురు గాలులు కూడా వీస్తాయని ఆయన తెలిపారు. ఎగువ రాష్ట్రాలలో కురుస్తున్న కుండపోత వర్షాల కారణంగా గోదావరి, నాగావళి, వంశధార నదులకు ఆకస్మిక వరదలు సంభవించే ప్రమాదం ఉందని కూర్మనాథ్ హెచ్చరించారు. ఈ నదీ పరివాహక ప్రాంతాల్లోని లోతట్టు గ్రామాల ప్రజలు తక్షణమే అప్రమత్తంగా ఉండాలని, సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. వరద ప్రభావిత జిల్లాల అధికార యంత్రాంగానికి ఇప్పటికే అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశామని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఒక ప్రకటనలో పేర్కొంది. రాష్ట్ర హెూం మరియు విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు, నదీ తీరాలు, సరస్సులు, చెరువులు, కాలువల సమీపంలోని ముంపునకు గురయ్యే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేసేందుకు ప్రత్యేక హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు విపత్తుల నిర్వహణ సంస్థ తెలియజేసింది. ఈ హెచ్చరిక బోర్డులపై సురక్షితంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర సహాయం కోసం సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ల సమాచారాన్ని స్పష్టంగా ప్రదర్శించాలని కూడా సూచించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588